www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్
01 జూన్ 2023
సంపుటి:1 సంచిక: 222

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# బ్రాహ్మణులకు వరాలు

## అర్చకుల గౌరవభృతి రూ.5 వేలకు పెంపు

వయసు 65 ఏండ్లకు తగ్గింపు.. మరో 2,796 దేవాలయాలకు ధూపదీప నైవేద్యం

బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్

విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్



**హైదరాబాద్ - విశాల భారతి**

బ్రాహ్మణులకు సిఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. వారి సంక్షేమానికి పెద్దపీట వేసే చర్యలకు శ్రీకారం చుట్టారు. విప్రహిత పేరుతో వెలసిన బ్రాహ్మణ సదనం ఆధ్యాత్మిక, ధార్మిక, వైదిక కార్యక్రమాల నిర్వహణకు మార్గదర్శక కేంద్రంగా నిలుస్తుంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో బ్రాహ్మణుల సంక్షేమాన్ని ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని 9 ఎకరాల్లో రూ. 12 కోట్లతో నిర్మించాం అని కేసీఆర్ తెలిపారు. సనాతన సంస్కృతి కేంద్రంగా బ్రాహ్మణ సదనాన్ని నిర్మించిన మొట్టమొదటి ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వమే. విప్రహిత పేరుతో వెలసిన ఈ బ్రాహ్మణ సదనం ఆధ్యాత్మిక, వైదిక, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు మార్గదర్శక కేంద్రంగా నిలుస్తుంది. రాష్ట్రానికి విచ్చేసే పీఠాధిపతులు, ధర్మాచార్యుల విడిది కేంద్రంగా ఈ సదనం సేవలను అందించనుంది. ఈ భవనంలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపం పేద బ్రాహ్మణులకు ఉపయోగపడుతుంది. కులమతాలకు అతీతంగా పేదవారు తమ ఇండ్లలో నిర్వహించుకునే శుభకార్యాలకు పురోహితుల సేవలు కోరితే.. పురోహిత అర్చకులు ఈ భవనం నుంచి వెళ్లి ఆ ఇంట్లో కార్యక్రమాలు జరిపించి రావాలని కోరుతున్నాను. ఆ విధంగా విప్రహిత సకల జనహితగా ఆదరిపంబడాలని విఖ్యాతి పొందాలనేది వ్యక్తిగతంగా నా అభిమతం అని కేసీఆర్ పేర్కొన్నారు.

**సమగ్రమైన లైబ్రరీ ఏర్పాటు..**

వివిధ క్రతువులు, ఆలయ నిర్మాణాలు, ఆగమ శాస్త్ర నియమాలు, దేవతా ప్రతిష్ఠలు, వివిధ వ్రతాల విధివిధానాలకు సంబంధించిన ఒక సమగ్రమైన లైబ్రరీ సదనంలో ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఆదేశించారు.

మిగతా 2లో..




# బాసర ట్రిపుల్ ఐటీ నోటిఫికేషన్ విడుదల

## జూన్ 5 నుంచి దరఖాస్తుల స్వీకరణ

బాసర - విశాల భారతి: ట్రిపుల్ ఐటీ నోటిఫికేషన్‌ను బాసర ఆర్జీయూకేటీ బుధవారం విడుదల చేసింది. 6 ఏండ్ల ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపింది. జూన్ 5 నుంచి 19వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించొచ్చు. పీహెచ్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా వారికి జూన్ 24 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. జూన్ 26వ తేదీన మెరిట్ జాబితాను విడుదల చేస్తామని బాసర ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు జులై 1న రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఓసీ, ఓబీసీ విద్యార్థులకు దరఖాస్తు ఫీజుగా రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.450 చెల్లించాలి.పదోతరగతిలో వచ్చే మార్కుల (జీపీఏ) ఆధారంగానే సీట్లు కేటాయించనున్నట్లు ఆర్జీయూకేటీ వీసీ తెలిపారు. 18 సంవత్సరాలు మించిన విద్యార్థులకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేదు.



# వరంగల్..

## 3 మెడికల్ కాలేజీల నగరం

ఫాదర్ కొలంబో కల నేడు నెరవేరింది

వైద్య కళాశాలను ప్రారంభించిన వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

**వరంగల్ - విశాల భారతి**

మూడు మెడికల్ కాలేజీల నగరంగా వరంగల్ మారిందని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హన్మకొండలో ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎంపీ దయాకర్, మేయర్ సుధారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాదర్ కొలంబో కల నేడు నెరవేరిందని, ఉద్యమ సమయంలో నుంచి తాను దీని గురించి వింటున్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల, మతాల తేడా లేకుండా అందరికీ సమ అవకాశాలు ఇస్తుందన్నారు. 60 ఏళ్లలో 3 ప్రభుత్వ కాలేజీలు ఉంటే.. తొమ్మిదేళ్లలో ఆ సంఖ్య 21కి చేరిందన్నారు.నాడు ప్రభుత్వ, ప్రైవేటులో మొత్తం 20 మెడికల్ కాలేజీలు ఉంటే నేడు 55కు చేరాయన్నారు. ఎంబీబీఎస్ సీట్లు నాడు 2950 ఉండగా.. నేడు 8,340 సీట్లకు పెరిగాయన్నారు. వరంగల్ నగరంలో మూడు మెడికల్ కాలేజీలు ఉండే నగరమైందని, తెలంగాణ రావడం, సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మెడికల్ కాలేజీ అంటే 500 పడకల ఆసుపత్రి వస్తదని, దీంతో ఇక్కడి వారికి ఉపాధి వస్తుందన్నారు. ఈ ప్రాంతం ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు.

మిగతా 2లో..




# ఎంఐఎం చేతిలోనే కారు

అధికార పార్టీతో అంటకాగుతూ ఆస్తులు కాపాడుకోవడమే ఓవైసీ నైజం

ఎంఐఎం పార్టీని ముస్లింలే చీత్కరిస్తున్నారు

దమ్ముంటే.. తెలంగాణ అంతటా పోటీ చేయాలి

బీఆర్ఎస్ ను సంకలేసుకొస్తారో.. కాంగ్రెస్ తో కలిసి వస్తారో రండి

బీజేపీ సింహం.. సింగిల్ గా పోటీ చేస్తాం.. మీకు డిపాజిట్లు రాకుండా చేస్తాం

బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ ఫైర్

కరీంనగర్ లో శ్రీవారి ఆలయ నిర్మాణం భేష్.. టీటీడీకి థాంక్స్

02

# 50 శాతం సీట్లిస్తేనే సపోర్ట్

## అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీసీల డిమాండ్

ఆంధ్ర ప్రదేశ్ లో కుల గణనకు అధ్యయన కమిటీని స్వాగతిస్తున్నాం

అన్ని పార్టీలు బిసి డిక్లరేషన్ ప్రకటించాలి

139 కుల సంఘాలతో జూన్ మొదటి వారంలో విజయవాడలో కీలక సమావేశం



**హైదరాబాద్ - విశాల భారతి**

ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షతన హైదరాబాద్ బీసీ భవన్ లో 54 కులా సంఘాల నాయకుల తోసమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు హాజరైనారు. ఈ సందర్భంగా ష్ణయ్య ప్రసంగిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి జిల్లాను ఒక యూనిట్ గా తీసుకొని 50 శాతం ఎమ్మెల్యే టికెట్లను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు బీసీ డిక్లరేషన్ వెంటనే ప్రకటించాలని తమ మేనిఫెస్టో విధివిధానాలను తెలియజేయాలని కోరారు. బీసీలకు 50 శాతం అసెంబ్లీ టికెట్లు ఇచ్చిన పార్టీని మాత్రమే బీసీలు పార్టీగా గుర్తిస్తామని తెలియజేశారు. బీసీ లందరూ పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి తమ బలాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అంశం పార్లమెంట్లో బీసీ బిల్లు ఉద్యమం కీలక దశకు చేరుకున్నదని చేరుకున్నదని, బీసీ కులాలన్నీ కూడా ఏకతాటిపై కొచ్చి రాబోయే వర్షాకాలం పార్లమెంటు సమావేశాలలో పార్లమెంటును దిబ్బందించాలని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా బీసీలు పట్ల వ్యతిరేక భావన విడనాడాలని బీసీ బిల్లుకు మిగతా పార్టీల మద్దతు కూడగట్టాలని లేదంటే బిజెపి పార్టీని బీసీలంతా బహిష్కరించాలని పిలుపునిస్తామని హెచ్చరించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న బీసీల జీవన ప్రమాణాలు మెరుగు పడటం లేదని బీసీలకు రాజ్యాధికారం అందరిని ద్రాక్ష లాగే మిగులుతుందని బిసి ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వీటన్నిటికీ పరిష్కారం చట్టసభలలో 50% రిజర్వేషన్లతోనే మాత్రమే సాధ్యపడతాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారుఇటీవల కుల గణన నిర్వహిస్తామని చెప్పటం చెప్పిన మాటకు కట్టుబడి కులగనునకు అధ్యయన కమిటీ వేయడాన్ని బీసీ సంఘాలన్నీ పెద్ద ఎత్తున స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలియజేస్తున్నాం.

మిగతా 2లో..

# రెజ్లర్ల ఆందోళనపై కండ్లు తెరవండి

బ్రిజ్ భూషణ్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

పోక్సో వంటి అభియోగాలు ఉన్న నిందితుడు బయట తిరుగుతున్నాడు

కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ - విశాల భారతి**

రెజ్లర్లను లైంగికంగా వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిలదీశారు. గత కొంతకాలంగా దేశ రాజధానిలో రెజ్లర్లు వివిధ రూపాల్లో నిరసనలు ఆందోళనలు తెలుపుతున్న కూడా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

మిగతా 2లో..



# 50 శాతం సీట్లిస్తేనే సపోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత గతిన ఆంధ్రప్రదేశ్లో 139 కులాలలోని బీసీ కులగనన నిష్పక్షపాతంగా జరిపించి మిగతా రాష్ట్రాలకు జగన్ మోహన్ రెడ్డి గారు ఆదర్శంగా నిలవాలని కోరుతున్నాం. జగన్మోహన్ రెడ్డి గారి నాలుగు సంవత్సరాల పరిపాలన కాలంలో సంక్షేమం అభివృద్ధి రెండు కల్లుగా చేసుకొని ఎస్సీ/ఎస్టీ/బీసీ మైనార్టీ వర్గాలకు ఆర్థిక, సుస్థిరత భరోసా కలిగిస్తూ జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాల ద్వారా అందిస్తున్నటువంటి పథకాలు బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నాయి పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష్యముతో ముందు కెళ్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎస్సీ/ఎస్టీ/బీసీ మైనార్టీ వర్గాలు అండగా నిలబడాలని కోరుతున్నాను దాదాపు నాలుగు సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్లకు పైగా బీసీ వర్గాలకు వివిధ పథకాలు ద్వారా కేటాయించినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. భారత దేశంలోనే బీసీలకు రాజ్యాధికారంలో 65 శాతం పైగా వాటా కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అవకాశం కల్పించారు. మంత్రి వర్గంలో 11 మంది మంత్రులకు ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీలో 11 కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం గొప్ప విషయం అంతే కాక మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ లు , మైయర్ లు గా 65 శాతం పైగా బి.సి లకు అవకాశం కల్పించడం చరిత్రలోనే మొదటి సారి. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ పంచాయతీలో సర్పంచ్ స్థాయి నుండి రాజ్యసభ స్థానాల వరకు బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పించిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని గడిచిన నాలుగు సంవత్సరాల పరిపాలన అంతా కూడా ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనార్టీ వర్గాల్లో ఉన్నటువంటి పేదరికం నిర్మూలించడానికి అగ్ర భాగం బడ్జెట్ కేటాయింపులు కేటాయించడం హర్షించదగ్గ విషయం ఇల్లు లేని నిరుపేదలకు 33 లక్షల ఇళ్ల స్థలాలు కేటాయించడంలో గాని నాడు నేడు ద్వారా విద్య వ్యవస్థ రూపురేఖలు మార్చడంలో గాని వైద్య రంగాన్ని బలోపేతం చేయడంలో కానీ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు కి అండగా నిలవడంలో కానీ దిశ చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు అండగా నిలవడంలో కానీ సచివాలయాల ఉద్యోగులు కల్పన ద్వారా నిరుద్యోగ యువతకు అండగా నిలబడటం లో కానీ గ్రామ వాలంటరీ వ్యవస్థ ద్వారా పౌర సేవలు అన్నిటిని ప్రజలకు చెరువు చేయడంలో కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శప్రాయుడుగా నిలుస్తున్నారన్నారు.

# బ్రాహ్మణులకు వరాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆయా వైదిక కార్యక్రమాలకు సంబంధించిన అరుదైన పుస్తకాలు, డిజిటల్ వీడియోలు ఈ లైబ్రరీలో లభిస్తాయి. వేదశాస్త్ర విజ్ఞాన భాండాగారంగా, ఆధ్యాత్మిక చైతన్య కేంద్రంగా, నిత్యం భారత భాగవత రామాయణాది కావ్య ప్రవచనాలకు వేదికగా, కళలకు కొలువుగా బ్రాహ్మణ సదనం విలసిల్లాలి అని కేసీఆర్ పేర్కొన్నారు.

**సూర్యాపేట, ఖమ్మం, మధిర, బీచుపల్లిలో బ్రాహ్మణ భవనాలు**

సూర్యాపేటలో డాక్టర్ ఏ రామయ్య ఇచ్చిన ఎకరా స్థలంలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వం ఏర్పర్చింది అని కేసీఆర్ తెలిపారు. దీన్ని త్వరలోనే ప్రారంభించుకుందాం. ఖమ్మం, మధిర, బీచుపల్లి ప్రాంతాల్లో కూడా బ్రాహ్మణ భవనాలను తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తుంది. మహాకవి కాళిదాసు సాహిత్య ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా మహోపాధ్యాయుడు కోలాచల మల్లినాథ సూరి పేరిట ఆ మహనీయుని స్వస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తున్నది అని కేసీఆర్ ప్రకటించారు.

**గౌరవం పెంపు**

వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవభృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో బ్రాహ్మణుల సంక్షేమాన్ని ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. బ్రాహ్మణ సదనాన్ని ప్రారంభించుకున్న నేటి శుభ సందర్భంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న



మరిన్ని నిర్ణయాలను మీ అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నాం. ఈ భృతిని పొందే అర్హత వయసును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గిస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు.

**మరో 2,796 దేవాలయాలకు ధూపదీప నైవేద్యం..**

ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తున్నది అని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 2,796 దేవాలయాలకు కూడా ధూపదీప నైవేద్యం పథకం విస్తరింపజేస్తాం. దీంతో రాష్ట్రంలో 6,441 దేవాయాలకు ధూపదీప నైవేద్యం కింద నిర్వహణ వ్యయం అందుతుంది. ఈ సందర్భంగా మరో శుభవార్త కూడా మీతో పంచుకుంటున్నాను. ఇప్పటి వరకు ధూపదీప నైవేద్యం పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అర్చకులకు నెలకు రూ. 6 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తున్నది. ఈ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ నిర్ణయం మీ అందరిని ఎంతో సంతోషపెడుతుందని భావిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

**బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్**

వేద పాఠశాలల నిర్వహణ కోసం ఇస్తున్న రూ. 2 లక్షలను ఇక నుంచి యాన్యువల్ గ్రాంట్గా ఇస్తామని తెలియజేస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు. ఐటీఎం, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ పథకాన్ని వర్తింజేసే నిర్ణయం తీసుకున్నాం. అదే విధంగా అనువంశిక అర్చకుల సమస్యలను త్వరలో కేబినెట్ లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. సనాతన ధర్మ పరిరక్షణ నిలయంగా, వేద పురాణాల ఇతిహాసంగా, విజ్ఞాన సర్వసంగా, వైదిక క్రతువుల కరదీపికగా, పేద బ్రాహ్మణుల ఆత్మబంధువుగా, లోక కల్యాణకారిగా తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఈ విప్రహిత వెలుగొందాలని ఆ దేవ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## వరంగల్..3 మెడికల్ కాలేజీల నగరం

(మొదటిపేజీ తరువాయి)

భూపాలపల్లి, జనగాంలో మెడికల్ కాలేజీలు వచ్చాయని, ములుగులో మెడికల్ కాలేజీ వస్తుందన్నారు. ఉత్తర తెలంగాణకు వైద్య సేవలు అందించేందుకు హెల్త్ సిటీ నిర్మాణం రూ.1100 కోట్లతో జరుగుతున్నదన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరుతున్నానన్నారు. ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంటుందని, సీఎం కోసం ప్రార్ధన చేయాలని, అండగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ పాత మిషన్ ఆసుపత్రి మించి కొలంబో ఆసుపత్రి పని చేయాలని సూచించారు. అనంతరం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ను మంత్రి హరీశ్రావు ప్రారంభించారు.

## రెజ్లర్ల ఆందోళనపై కండ్లు తెరవండి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రెజ్లర్లు లేవనెత్తుతున్న అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కష్టపడి, నిబద్ధతతో, దేశ భక్తితో మహిళా రెజ్లర్లు ప్రపంచానికి భారత దేశ ప్రతిభను కనబరిచారనీ తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రెజ్లర్ల సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పోస్కో వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పటికీ నిందితుడు బయట తిరుగుతున్నాడని, బాధితులకు న్యాయాన్ని నిరాకరించరాదని స్పష్టం చేశారు.

# ఎంఐఎం చేతిలోనే కారు

కరీంనగర్ - విశాల భారతి

''దారుస్సలాంలో కూర్చొని బీరాలు పలకడం కాదు.. నిజంగా మీకు దమ్ముంటే, మొగోళ్లయితే తెలంగాణ అంతటా పోటీ చేయాలి. బీఆర్ఎస్ ను సంకలేసుకుని వస్తారో.. కాంగ్రెస్ సహా గుంట నక్కల పార్టీలతో కలిసి పోటీ చేస్తారో చూద్దాం.. బీజేపీ సింహం. సింగిల్ గానే పోటీ చేస్తుంది. మీకు డిపాజిట్లు రాకుండా చేస్తాం'' అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంఐఎం నేతలకు సవాల్ విసిరారు. సొంతంగా బలపడకుండా ఇంకో పార్టీ బలపడాలని కోరుకునే ఎంఐఎం నాయకులు అధికారంలో ఉన్న పార్టీతో అంటకాగుతూ సొంత ఆస్తులను కాపాడుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ముస్లిం సమాజమే ఎంఐఎం పార్టీని చీత్కరిస్తోందన్నారు. కరీంనగర్ లోని పద్మానగర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి సంబంధించి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఏడుకొండల వెంకటేశ్వరస్వామి భక్తుల కొంగు బంగారం. కోరిన కోర్కెలు తీర్చే దేవదేవుడు వెంకటేశ్వరస్వామి. విదేశీ భక్తులెందరో వస్తున్నారు. అట్లాంటి స్వామిని ప్రజల వద్దకు తీసుకురావాలనే మంచి ఉద్దేశంతో టీటీడీ కరీంనగర్ లో ఆలయం నిర్మించడం చాలా సంతోషం. ఇందులో పాల్గొనడం పూర్వ జన్మ సుక్రుతం. హిందూ ధర్మాన్ని ప్రచారం చేయడంలో, ధార్మిక కార్యక్రమాల అమలు కోసం టీటీడీ ఎంతగానో క్రుషి చేస్తోంది. అందులో భాగంగా రూ.20 కోట్లతో శ్రీవారి ఆలయాన్ని నిర్మించడం సంతోషం. ఇది జిల్లా ప్రజల అద్రుష్టం. ఈ ప్రాంత ప్రజల కోరికలు తీర్చే, కష్టాలను తొలగించే శక్తివంతమైన దేవాలయంగా ప్రసిద్దిగాంచాలని వెంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నా. కరీంనగర్ ఎంపీ టీటీడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా.







**ఎంఐఎంకు ఎందుకంత శ్రద్ధ?**

బీజేపీ నాగుపాము, ఎంఐఎం ఉన్నన్ని రోజులు బీజేపీని అధికారంలోకి రానీవ్వబోమంటూ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై.. బీఆర్ఎస్ చేతగాని పార్టీ. ఆ పార్టీ స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని అర్ధమవుతోంది. ఎంఐఎంకు అధికారంలోకి రావాలనే ఆలోచన లేదు.. పైసలు సంపుకోవాలని చూస్తోంది. అధికారంలో ఎవరుంటే వాళ్లతో అంటకాగే పార్టీ. ముస్లింల బాగోగుల గురించి ఏనాడూ పట్టించుకోని పార్టీ. నిజంగా ముస్లింలపై ప్రేమ ఉంటే పాతబస్తీ ఎందుకు అభివ్రుద్ధి కావడం లేదు? ముస్లింలకు ఉద్యోగాలు ఎందుకు రావడం లేదు? కనీసం ముస్లింలకు పాస్ పోర్ట్ కూడా ఎందుకు రావడం లేదు? దీనిపై ఎంఐఎం నాయకులు సమాధానం చెప్పాలి. ఒవైసీ ఎంతసేపు ఆస్తులను కాపాడుకోవడానికే తపిస్తున్నారు? బీఆర్ఎస్ పై ఎంఐఎంకు ఎంతకంత శ్రద్ధ? అసలు ఆ పార్టీకి అంతటా పోటీ చేసే దమ్ముందా? దారుస్సలాంలో కూర్చొని బీరాలు పలికితే పట్టించుకోనేదెవరు? నిజంగా ఎంఐఎంకు దమ్ముంటే మొగోళ్లయితే తెలంగాణ అంతటా పోటీ చేయాలి. డిపాజిట్లు రాకుండా చేస్తాం. కర్నాటకలో అంతా ఒక్కటయ్యారట... ఇక్కడ కూడా గుంట నక్కల పార్టీలన్నీ ఒక్కటవుతాం. శంషాబాద్ లోని ఓ వ్యాపారి అమిత్ షా కు ఇల్లు కట్టించారని, అమిత్ షా ఇకపై ఇక్కడే ఉంటారని ఎంఐఎం చేసిన ఆరోపణలను కొట్టిపారేసిన బండి సంజయ్ '' ఆ విషయం ఆయనకే తెలవాలి. బహుశా ఆయనకు టెర్రరిస్టు సంస్థ ఏమైనా ఈ విషయం చెప్పిందేమో... ఆ ఇంటికి వస్తే పేల్చాలని చూస్తున్నరేమో... మా పార్టీ అగ్రనేత సమాచారం మాకు తెలియకుండానే ఆయనకే తెలుస్తుందా?''అంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సంగ్రామ యాత్రపై మీడియా అడిగిన ప్రశ్నకు ''బస్ యాత్ర, పాదయాత్రపై పార్టీలో అందరం కూర్చుని నిర్ణయం తీసుకుంటామే తప్ప ఏక్ నిరంజన్ పార్టీ కాదు'' అని పేర్కొన్నారు.



## జ్ఞానవాపిలో మహిళలకు
# ప్రార్థన హక్కు

- ఐదుగురు మహిళల పిటిషన్పై హైకోర్టు ఆదేశాలు

**లక్నో - విశాల భారతి:** ఉత్తర ప్రదేశ్లోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి శృంగార గౌరి విచారణార్హత ఉందని అలహాబాద్ హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది. అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన సివిల్ రివిజన్ పిటిషన్ను తోసిపుచ్చింది. ఐదుగురు హిందూ మహిళలు ప్రార్థన చేసే హక్కును కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై తమ అభ్యంతరాలను వారణాసి కోర్టు తోసిపుచ్చడాన్ని ఈ సివిల్ రివిజన్ పిటిషన్లో ఏఐఎంసీ సవాల్ చేసింది. జస్టిస్ జేజే మునీర్ విస్తృతంగా వాదనలను విన్నతర్వాత ఈ అభ్యంతరాలను తోసిపుచ్చారు.న్యాయవాది సుభాశ్ నందన్ చతుర్వేది మాట్లాడుతూ, ఇది హిందూ పక్షానికి ఘన విజయమని చెప్పారు. ఏఐఎంసీ దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. హిందూ పక్షం తరపున వాదనలు వినిపించిన మరో న్యాయవాది విష్ణు శంకర్ జైన్ మాట్లాడుతూ, ఇది చరిత్రాత్మక తీర్పు అని చెప్పారు. మసీదు కమిటీ పిటిషన్కు విచారణార్హత లేదని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. జ్ఞానవాపికి సంబంధించిన ఏడు కేసులపై బుధవారం విచారణ జరిగింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని ఓ దేవాలయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్పై వారణాసి కోర్టు 2021 ఏప్రిల్ 8న విచారణ జరిపింది.

# నాలుగు రోజుల లాభాలకు బ్రేక్

## నష్టాల్లో ముగిసిన బెంచ్మార్క్ సూచీలు..!

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు బుధవారం నష్టాల్లో ముగిశాయి. ఇవాళ ఉదయం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ఏ దశలోనూ మద్దతు లేకపోవడంతో కోలుకోలేకపోయాయి. నాలుగు రోజుల లాభాలకు బ్రేక్ వేస్తూ.. స్టాక్ మార్కెట్లు మే నెలకు నష్టాలతో ముగింపు పలికాయి. సెన్సెక్స్ నష్టాలతో 62,839.97 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. చివరకు 346.89 పాయింట్ల నష్టంతో 62,622.24 వద్ద ముగిసింది. మరో వైపు నిఫ్టీ 18,594.20 వద్ద ప్రారంభమై.. చివరకు 99.45 పాయింట్లు నష్టపోయి 18,534.40 దగ్గర స్థిరపడింది. అయితే, అమెరికాలో అప్పుల పరిమితి పెంపు బిల్లు ఓటింగ్కు రానుండడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అప్రమత్తత నేపథ్యంలో.. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై సైతం కనిపించింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 6పైసలు పతనమై 82.73 దగ్గర స్థిరపడింది. ఇవాళ్టి ట్రేడింగ్లో దాదాపు 1679 షేర్లు పురోగమించగా, 1733 షేర్లు క్షీణించాయి. 133 షేర్లు మారలేదు. నిఫ్టీలో ఓఎన్జీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ అత్యధికంగా నష్టపోగా.. భారతీ ఎయిర్టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభపడ్డాయి. సెన్సెక్లో భారతీ ఎయిర్టెల్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, హెచ్సీఎల్ టెక్, విప్రో, టైటన్, హెచ్యూఎల్ షేర్లు లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ, రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్సర్వ్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రియల్టీ, హెల్త్కేర్ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పెరిగాయి.






# గోశాలలకు ఎమ్మెల్యే సండ్ర .. పశుగ్రాసం వితరణ

ఖమ్మంలోని 11 గోశాలలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి 150 ట్రాక్టర్ ట్రక్కుల పశుగ్రాసాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం గోశాలలో నిర్వహించిన గోపూజలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఖమ్మం జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య దంపతులు పాల్గొన్నారు. మూగ జీవాలకు పశుగ్రాసాన్ని వితరణ చేయడం గొప్ప అనుభూతిని కలిగిస్తుందనీ వెంకట వీరయ్య పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గోమాతను దేవతగా భావిస్తారని, గో సేవ ఎంతో గొప్ప కార్యక్రమమని వాటికి సేవ చేసుకునే భాగ్యం పశుగ్రాస వితరణతో కలగడం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని అన్నారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. నోరు ఉండి మాట్లాడగలిగే ప్రతి జీవికి ఏదో రకంగా సహాయం అందుతున్న తరుణంలో నోరులేని మూగజీవాలకు సహాయం అందించాలనే సంకల్పంతో.. సత్తుపల్లి నియోజకవర్గ రైతులు సహకారంతో ఐదు ఏళ్ల నుండి గోశాలలకు పశుగ్రాసాన్ని వితరణ చేస్తున్నామని అన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా 120 కిలోమీటర్ల నుండి ఖమ్మంకు 150 ట్రాక్టర్ల ట్రక్కుల పశుగ్రాసాన్ని ఆనందించేందుకు రైతులు పిలుపు మేరకు స్వచ్ఛందంగా సహకరించారన్నారు. రైతుల జీవితంతో ముడిపడి ఉన్న గోసంపదని రక్షించాలి, గోవును పూజించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గోదావరి వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాల సహాయం అందిస్తే, నోరులేని మూగజీవాలకు పశుగ్రాసం కొరత ఏర్పడడంతో, గోవులకు సహాయం అందించాలని ఆ రోజుల్లో పిలుపునిస్తే వందల సంఖ్యలో పశుగ్రాసం దొరకని సమయంలో కూడా రైతులు పెద్ద సంఖ్యలో భద్రాచలం గోశాలలకు పశుగ్రాసాన్ని అందించామన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా గోశాలకు పశుగ్రాసాన్ని అందించి చేయూతని ఇచ్చామన్నారు.





# సన్ సీడ్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీష్ రావు

**కాప్రా - విశాల భారతి :** చర్లపల్లి డివిజన్ నాగార్జున కాలనీ , కుషాయిగూడ చక్రిపురం మెయిన్ రోడ్ వద్ద గల సన్ సీడ్ హాస్పిటల్ నీ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మరియు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ఎస్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి పన్నాల దేవేందర్ ప్రభుదాస్ బి ఆర్ఎస్ నాయకులు, ఆకుల మహేందర్, అడ్వకేట్ అన్న బాల కృష్ణ,సుఖ కిరణ్, భాష, పల్లి నిరంజన్, చారి, అల్వాల్ నాగరాజు, మస్తాన్ బాయ్,కడిగే శేఖర్,ఏ మల్ల రాంరెడ్డి,రాములు ,సతీష్ చారి, మధు,నవీన్ గౌడ్, రోశయ్య, నాగేందర్ రెడ్డి, నరసింహ,శీను, ప్రవీణ్,ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## దశాబ్ది ఉత్సవాలలో జర్నలిస్టులను గుర్తించాలి

**సూర్యాపేట - విశాలభారతి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులు ఎంతో కృషి చేశారని ప్రస్తుతం జరగబోయే దశాబ్ది ఉత్సవాలలో జర్నలిస్టులను గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రతి ఏటా నిర్వహించే ఉత్సవాలలో జర్నలిస్టులను విస్మరిస్తున్నారని ఈసారి నిర్వహించబోయే దశాబ్ది ఉత్సవాలలో నైనా తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైనటువంటి జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా కొనసాగుతున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలలోనైనా జర్నలిస్టుల సేవలు గుర్తించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ ఉద్యోగులను కవులను కళాకారులను అందరినీ గుర్తిస్తున్నారు.జర్నలిస్టులను మాత్రమే విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



# దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నాం..

**ఓయూ,విశాల భారతి:**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బుధవారం అన్ని విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు అన్ని విద్యార్థి సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి గురై అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని విమర్శించారు. దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని, త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ బ్రతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే బార్ల తెలంగాణగా మార్చారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి దశాబ్ది ఉత్సవాలను విరమించుకొని ప్రగతి తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. లేనిపక్షంలో త్వరలోనే అన్ని విద్యార్థి సంఘాలతో పిడమర్తి రవి నేతృత్వంలో ఏకతాటిపైకి వచ్చి విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, ఓయూ జెఎసి నాయకులు దాత్రిక స్వప్న, ఆజాద్, ఈశ్వర్ నాయక్, దేవేందర్ నాయక్, పద్మ మరియు గిరిజన మహాశక్తి స్టేట్ ప్రెసిడెంట్ చందర్ నాయక్, మాదిగ జేఏసీ స్టేట్ సెక్రటరీ జెస్సీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ యాదవ్, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం దశరథ నాయక్, ఎం ప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్, బొమ్మెర స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఆరోగ్యానికి పిడిబాకు.. సిగరెట్ మానేస్తే కలిగే ప్రయోజనాలివే..

ఏదోసరదాకి.. ఒక్కసారి అంటూ మొదలైన ధూమపానం వ్యసనంగా మారి ఎందరో బలి అవుతున్నారు. అది ప్రమాదకరమని తెలిసినా చాలామంది ఆ అలవాటు నుంచి బయటపడలేక ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఈ ప్రాణాంతకమైన పొగాకును నియంత్రించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో నిర్ణయించింది. మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని 1988లో పిలుపునిచ్చింది. అప్పట్నుంచి పొగాకు నియంత్రణ కోసం ప్రచారాలు చేస్తూనే ఉంది.. ఎంతోమంది వైద్యనిపుణులు కూడా అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అయినా సరే పొగాకు వినియోగం తగ్గకపోగా.. రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ధూమపానం కారణంగా ఎంతోమంది క్యాన్సర్, గుండె జబ్బుల బారిన పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో బుధవారం నో టొబాకో డేను పురస్కరించుకుని సికింద్రాబాద్ కార్ఖానాలోని రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ & చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ చెప్పిన పలు సూచనలు, సలహాలు మీకోసం..



ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకేందుకు ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ.. 90 శాతం కేసులకు ప్రధాన కారణం మాత్రం సిగరెట్ తాగడమే. భారత్‌లో దాదాపు 267 మిలియన్ల జనాభా ఉంటే వారిలో దాదాపు 2.70 కోట్ల మంది నిత్యం పొగాకును వినియోగిస్తున్నారు. దేశ జనాభాలో 15 ఏళ్లకు పైబడ్డ వారు 28.6 % మంది ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అందులో పురుషులు 42.4 %, మహిళలు 14.2 % మంది ఉన్నట్లు రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇక.. మన రాష్ట్రం విషయానికొస్తే.. వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో క్యాన్సర్ భారం 12.5 శాతం పెరిగే అవకాశం ఉందని తాజాగా చేసిన పరిశోధనలో వెల్లడైంది. తెలంగాణ రాష్ట్ర క్యాన్సర్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, ICMR, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్ (NCDIR) విడుదల చేసిన రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రస్తుతం వినియోగమవుతున్న పొగాకు ట్రెండ్ ఆధారంగా 2020లో 47,620 కేసులు నమోదవ్వగా అవి 2025 నాటికి 53,565కు పెరుగుతాయని అంచనా వేసింది.

ఒక్క సిగరెట్‌లో దాదాపు 600 పదార్థాలు ఉంటాయి. దాన్ని కాల్చినప్పుడు 7 వేలకు పైగా రసాయనాలను సృష్టిస్తాయి. వాటిలో కనీసం 69 రసాయనాలు క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. అందుకే ధూమపానానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. సిగరెట్ మానేసిన వెంటనే చిరాకు, కోపం, మలబద్ధకం, మగత నిద్ర వంటి ఇబ్బందులు ఉంటాయి. కానీ అవి తాత్కాలికమే. ధూమపానం మానేయడంతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం ద్వారా మెరుగైన జీవితం గడపవచ్చు. ధూమపానం అలవాటు మానేయడం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గడమే కాదు.. మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన వారిలో రక్తనాళాలు చురుగ్గా పనిచేస్తాయి. గుండె, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం మానేస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మానసికంగా బలంగా మారతారు. జీవితంపై నమ్మకం పెరుగుతుంది. తద్వారా కుటుంబ, సంసార బంధాలు బలపడతాయి. ధూమపానం అలవాటు మానేస్తే దాదాపు 20 నిమిషాల్లోనే రక్తపోటు, గుండె కొట్టుకోవడం వంటివి సాధారణ స్థితిలోకి వస్తాయి.

128 గంటల్లోపు రక్త ప్రసరణ సాధారణ స్థితికి వచ్చేస్తుంది.

24 గంటల్లో నికోటిన్ శరీరం నుంచి వైదొలుగుతుంది.

48 గంటల్లో వాసన, రుచి చూడటం మెరుగవుతుంది.

78 గంటల్లో శ్వాసక్రియ బాగా అభివృద్ధి చెందుతుంది.

9 నెలలలోపు దగ్గు 10 శాతం తగ్గిపోతుంది.

12 నెలల లోపు గుండె జబ్బుల ప్రమాదం 50 శాతం తగ్గిపోతుంది.

10 సంవత్సరాలలోపు ఊపిరితిత్తుల క్యాన్సర్ 50 శాతం తగ్గిపోతుంది.



## శ్రమ శక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం

**నాచారం - విశాలభారతి :** శ్రమను గుర్తించి తగ్గిన గౌరవాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం కృషి మరువలేనిదని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ వార్డ్ కార్యాలయంలో శ్రమశక్తి అవార్డు అందుకున్న బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి బూర్గు మారుతి రావు, కాప్రా..



# యువతకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం

**కాప్రా - విశాల భారతి :** యువత తలుచుకుంటే సాధ్యం కానిది లేదని, యువతకు పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని సికింద్రాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాప్రా మరియు ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు ఈసీఎల్ గ్రౌండ్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 3 రోజుల పాటూ ఫ్రీ ఎంట్రీ తో సాగిన క్రీకెట్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాల్గొని ఫైనల్ విజేత గాంధీ నగర్ టీమ్ కి 50,000/ రూపాయల నగదుతో పాటు షీల్డ్ మరియురన్నరప్ కమలా నగర్ జట్లకు 25,000/ రూపాయలు బహుమతులు అందించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో 36 క్రికెట్ జట్లు పోటీ పడ్డాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు..క్రీడలు అంటేనే ఉత్సాహంగా ఉంటుందని, క్రీడలతో మానసిక ఉత్సాహంతో పాటు శరీరం దారుఢ్యం లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కప్ ఆర్గనైజర్ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, కాప్రా, ఎస్ రావు నగర్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, ఇందయ్య ,రవీందర్ రావు, బైరి భాస్కర్ గౌడ్ ఇంద్ర, రహీం, శ్రీకాంత్ గౌడ్, కొండల్ గౌడ్, తాజా పాషా, కాశీనాద్, గణేశ్ యాదవ్, దప్పు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్సీ లీకేజీ కేసులో మరో 13 మంది నిందితుల శాశ్వత డిబార్..

ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో మరికొంత మంది అభ్యర్థులపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వేటు వేసింది. కేసులో నిందితులుగా ఉన్న 13 మంది నిందితులను శాశ్వతంగా డిబార్ చేసింది. వీరు భవిష్యత్తులో టీఎస్‌పీఎస్సీ నిర్వహించే ఏ పరీక్షలకు హాజరుకాకుండా, ఉద్యోగాలు పొందకుండా చర్యలు తీసుకున్నది. ఈ మేరకు ఆయా జాబితాను టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ బుధవారం విడుదల చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రమేయం ఉన్న 37 మందిని మంగళవారం శాశ్వతంగా డిబార్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో 13 మందిని డిబార్ చేయగా.. మొత్తం డిబార్ అయిన వారి సంఖ్య 50కి చేరింది.





# టపాసుల గోడౌన్ లో పేలుడు ...ముగ్గురు దుర్మరణం

తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వరదయ్యపాళెం మండలంలోని యల్లకట్టనలో ఉన్న టపాసుల గోదాంలో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ముగ్గురు మృతిచెందారు. పేలుడు అనంతరం అక్కడ భారీగా మంటలు ఎగసిపడ్డాయి.. ఫైర్ సిబ్బంది అక్కడి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు.. అలాగే సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.. గోడౌన్ లో మరికొంత మంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు.. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ పదవి విరమణ

**హైదరాబాద్ - విశాల భారతి**ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పదవి విరమణ పొందారు. బుధవారం నాడు అంబేద్కర్ సచివాలయం లో విజయ్ కుమార్ ను రాష్ట్ర ఎస్సి అభివృద్ధి శాఖా ఉద్యోగులు, సిబ్బంది,మంత్రి కొప్పుల ఈశ్వర్ పేషి సిబ్బంది, తెలంగాణ సచివాలయం ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు.విజయ్ కుమార్ ఎస్సి అభివృద్ధి శాఖాలో ఉన్నత పదవిలో ఉన్నంత కాలం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ అయ్యాందుకు చేసిన సేవలు ఎప్పటికి మర్చి పోలేమని సిబ్బంది చెప్పారు. పదవి విరమణ చేసినప్పటికి సూచనలు, సలహాలు తీసుకుంటామని చెప్పారు. తాను పదవి విరమణ పొందినప్పటికి ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాల్లో తనవంతు భాగస్వామిగా పాలు పంచుకుంటానని విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, అదనపు కార్యదర్శి ఉమాదేవీ, మంత్రి కొప్పుల ఈశ్వర్ పి.ఎస్.రాజేశ్వర్, పర్సనల్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎస్సి అభివృద్ధి శాఖా సిబ్బంది, పాల్గొన్నారు.

# రైతులు, హార్వెస్టర్లు నడిపేవాళ్లు జర జాగ్రత్త !!

అంతటా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యాసంగిలో సాగుచేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు.ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోతలుచిలిపిచెడ్, మే 19: అంతటా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యాసంగిలో సాగుచేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు.ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోతలు గంటల్లోనే పూర్తవుతున్నాయి. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పంట కోసే సమయంలో రైతులు, యజమానులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్రాల ద్వారా పని సులవుగా పూర్తవుతున్నా, పనులు చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాలు స్తంభవించే అవకాశాలు ఉన్నాయి. పంట కోసే సమయంలో పొలాల్లో విద్యుత్ లైన్లు ఉంటాయి. హార్వెస్టర్లకు ఆ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ట్రాక్టర్లలో ధాన్యం తీసుకెళ్లే సమయంలో, గడ్డి కట్టలు తరలించేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. అజాగ్రత్తగా ఉంటే వాహనాలతో పాటు ప్రాణాలకు ప్రమాదం తప్పదని అధికారులు సూచిస్తున్నారు. గంటల్లోనే పూర్తవుతున్నాయి.

**యజమానులు, డ్రైవర్లు జర భద్రం..**

యజమానులు హార్వెస్టర్ నడిపే డ్రైవర్, సహాయకుడిపై మొత్తం భారం వేసే ఉండవద్దు. కోతకు పొలంలోకి వెళ్లేటప్పుడు ఇరువైపులా దారి సక్రమంగా ఉందా లేదా అనేది చూసుకోవాలి.పొలాల్లో చేతికందే ఎత్తులో చాలాచోట్ల విద్యుత్ తీగలు ఉంటాయి.ముందుగానే గమనించి జాగ్రత్తలు పాటించాలి.విద్యుత్ స్తంభాలకు దూరం నుంచి హార్వెస్టర్‌ను నడపాలి

పొలంలో విద్యుత్ తీగలు ఉంటే ముందుగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి కోత పూర్తయ్యే వరకు సరఫరా నిలిపి వేయించాలి.

**రైతులు జాగ్రత్తలు పాటించాలి..**


ప్రమాదాలు జరగకుండా వరికోత మిషన్‌కు దాదాపు మీటరు దూరంగా ఉండి వరి దుబ్బులను మిషన్‌లో వేయాలి.

వరి కోత మిషన్ నడుస్తున్నప్పుడు దూరంగా ఉండాలి. దాని నుంచి గడ్డి వేగంతో వస్తుంది. వరికోత మిషన్ ఎత్తులో ఉండడం ద్వారా దాని చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలు చూడడం కష్టంగా ఉంటుంది. హార్వెస్టర్ నడిచే పరిసర ప్రాంతాలకు దూరంగా ఉండడం ఉత్తమం, ప్రమాదాలకు గురి కాకుండా ఉంటుంది.



# ధరణి పోర్టల్ తో కర్షకులకు కష్టాలు.

- పిఓటి ల్యాండ్స్ క్రమబద్ధీకరణకు నో ఛాన్స్!
- ఆరు నెలలకు ఒకసారి రైతులు ఆన్లైన్లో తమ భూములను చూసుకుంటున్న వైనం.




**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి పోర్టల్ అట్టర్ ఫ్లాప్ అయిందని చెప్పుకోవచ్చు. ధరణి పోర్టల్ ద్వారా కేవలం సజావుగా భూములే క్రమబద్ధీకరణకు పట్టా మార్పిడికి నోచుకుంటున్నాయి. లావుని పట్టా, అసైన్డ్ ల్యాండ్, ఆబాదు, పిఓటి భూములు పట్టాల మార్పిడికి నోచుకునడం లేదు. అంతేకాక వాటికి సంబంధించిన లాగిన్ జెంట్ కలెక్టర్ ఆధీనంలో ఉన్నట్టు తహసిల్దారు పేర్కొంటున్నారు. సజావుగా ఉన్న పట్టా భూముల మార్పిడి గతంలో సబ్ రిజిస్టార్ వద్ద కూడా జరిగేవి, రాష్ట్రం ప్రభుత్వం అప్పట్లో దాదాపు సంవత్సరం కాలం పాటు 2018లో ధరణి పోర్టల్ ను ఆవిష్కరించింది. ఇందులో లావుని పట్టా,అసైన్డ్ ల్యాండ్స్ ను క్రమ బద్ధీకరణ చేస్తామని సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించారు. వాటికి కటాఫ్ డేట్ కూడా ప్రకటించి జూన్ 2, 2014 సంవత్సరంలో ఎవరైతే ప్రభుత్వ భూములు క్రయవిక్రయాలు చేశారో వారికి రెగ్యులర్ పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని తుంగలో తొక్కారు. ధరణి పోర్టల్ లో ప్రభుత్వ భూములకు సంబంధించిన పట్టా మార్పిడి ఆప్షన్ లేదంటూ తహసిల్దారు పేర్కొంటున్నారు. పౌతి భూములు (వారసత్వం ద్వారా సంక్రమించే భూములు) ధరణి పోర్టల్ లో క్రమబద్ధీకరణకు నోచోకపోవడం విడ్డూరంగా ఉంది. వారసత్వ భూములు పంచుకోవాలంటే మన తల్లిదండ్రులు నుండి పిల్లలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు పంచుకోవాలంటే తల్లిదండ్రుల తదనంతరం పిల్లలకు వర్తింపజేస్తాయని తహసీల్దారులు. తెలుపుతున్నారు. గ్రామాల్లో, ప్రాంతాల్లో, పట్టణంలో, ఇనాం భూములు, శిఖం భూములు, ఆబాదు, వక్స్ బోర్డ్, భూములు కబ్జాల గుర్రై భూస్వాముల చేతులకు వెళ్ళిపోతున్నాయి. వీటిని మాత్రం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. కార్యాలయానికి వస్తున్నామా ? కార్యకలాపాలు నిర్వహిస్తున్నామా? మళ్లీ ఇంటికి వెళ్తున్నామా? స్థితిలో మండల మెజిస్ట్రేట్ అధికారులు సైతం బిడ్డూరంగా ఉందని ప్రజలు సైతం వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చామని, రైతులకు రైతుబంధు, రైతు బీమా, అందుతుందని జబ్బలు చేరుచుకుంటూ గొప్పలు చెప్పింది. కానీ ఇప్పుడు ధరణి పోర్టల్ తో పది మందిలో 8 మంది భూముల పరంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా అన్నదాతల్లో మరో టెన్షన్ మొదలైంది. అసలు తనకున్న భూమి తన పేరు మీద ఉందా? లేదా? అని ఆరు నెలలకు ఒకసారి మీసేవ కెళ్ళి భూములను చెక్ అప్ చేసుకుంటున్నారు. ఒకవేళ అదృష్టం బాగుండి ఆ భూమి తన పేరు మీద ఉంటే ఎంతో సంతోషపడుతున్నాడు. దరిద్రంగా ఆ భూమి కాస్త ప్రభుత్వ భూమిలో, లేదా తన పేరుపై లేకపోవడంతో రైతు ఒక్కసారిగా భయాందోళనకు గురవుతున్నారు. ఎందుకంటే ధరణి పోర్టల్ లో మళ్లీ తన పేరు పై భూమి ఎక్కాలంటే సాధ్యం మాత్రం కాదు. ధరణి పోర్టల్ కూడా ఎన్నో సమస్యలు ఉన్నాయంటూ స్వయంగా రెవెన్యూ అధికారులే చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ దరిద్రపు ధరణితో ఇంకెన్ని రోజులు వేగాలంటూ అన్నదాతలు సైతం విసిగి వేసారి పోతున్నారు. అప్పట్లోనే మ్యానువల్ గా ఉన్నప్పుడు, వీఆర్వోలు గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లో ఎవరి భూమి ఎవరిదని తెలుసుకొని రైతులకు న్యాయం చేసే వారని రైతుల పేర్కొంటున్నారు. ధరణి వచ్చినప్పటినుండి అంత ఆన్లైన్ సిస్టం అయిపోయిందని, చదువుకోని వారి పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

### ధరణి పోర్టల్ లో ప్రభుత్వ భూములు క్రమవిద్దీకరణ చేస్తే బాగుండేది.



2018 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చి ధరణి పోర్టల్ లో అనేక మార్పులు చేయాలి. కేవలం సక్రమంగా ఉన్న భూములు మాత్రమే రిజిస్ట్రేషన్లకు నోచుకుంటున్నాయి. లావుని పట్టా, అసైన్ ల్యాండ్, పిఓటి లాండ్స్, పౌతి భూముల రిజిస్ట్రేషన్లు తాహసిల్దార్ కార్యాలయంలో జరగడం లేదు. ఎందుకంటే దానికి సంబంధించిన లాగిన్ జెయింట్ కలెక్టర్ వద్ద ఉందని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ ఏర్పడిన సంవత్సరం జూన్ 2, 2014 సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాలు లోపు లో ఐదు ఎకరాల భూములు కొనుగోలు అమ్మకాలు జరిగిన రైతులకు క్రమబద్ధీకరించమని స్వయంగా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆ ఆప్షన్ ధరణి పోర్టల్ లేదు. కలెక్టర్ ఉన్నతాధికారులు పట్టించుకోని ప్రభుత్వ భూములు సైతం క్రమబద్ధీకరించేలా చూడాలి.

**బర్దిపూర్ గ్రామ ఉపసర్పంచ్ గంగారెడ్డి.**



## యూనివర్సిటీ ఖజానా ఖాళీ చేసిన వీసీ ని తొలగించాలి

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి:** తెలంగాణ యూనివర్సిటీ లో విద్యార్థులు ఫీజుల రూపంలో చెల్లించిన డబ్బులను, ప్రజా ధనాన్ని విచ్చల విడిగా ఖర్చు చేసి యూనివర్సిటీ ఖజానాను ఖాళీ చేసిన అవినీతి వీసీని వెంటనే తొలగించాలని యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను నిజామాబాద్ నగరంలో పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా తెలంగాణ యూనివర్సిటీ లో నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు తీసుకొని ఉద్యోగలు ఇచ్చాడని, యూనివర్సిటీలో పని చేసే సిబ్బందికి వేతనం చెల్లించడానికి కమిషన్స్ తీసుకున్నడని, గతంలో గర్ల్స్ హాస్టల్ లో అమ్మాయిలతో చిందులు వేశాడని, యూనివర్సిటీ లో పని చేసే టీచింగ్, నాన్ టీచింగ్ మహిళ సిబ్బందిని వేధించడాని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకువెళ్లారు. వీసి వేధింపులను మహిళా ఉద్యోగులు ఎవరు బయటకు చెప్పుకోలేని ఆవేదనలో ఉన్నారని అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎవరో తెలియక విద్యార్థులు , సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని రిజిస్ట్రార్ ఎవరు ప్రభుత్వం వెంటనే తేల్చాలని.యూనివర్సిటీ లో గందరగోళ పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. యూనివర్సిటీ వీసీ విద్యార్థుల ప్రయోజనాలను గాలికి వదిలేసాడని అన్నారు. విద్యార్థులు, ఫ్యాకల్టీ పేరుతో కోట్లాది రూపాయల డబ్బులు కొనుగోళ్ల పేరుతో వృథా ఖర్చు చేశాడని తెలిపారు. డబ్బులు తీసుకొని పద్ధతి లేకుండా కొందరికి ప్రమోషన్స్ ఇచ్చాడని, గతంలో మీ చొరవ వలన కోర్సులను కాపాడుకోగలిగామని, అక్రమ నియామకాలు రద్దు చేసారని, కాబట్టి మీరు చొరవ తీసుకొని యూనివర్సిటీనీ అక్రమార్కుల చెర నుండి విడిపించాలని ఎమ్మెల్సీ కవిత గారిని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు జన్నారపు,రాజేశ్వర్,వి.సంతోష్ ,లక్ష్మీ నారాయణ , మోహన్, సాయి తేజ ,రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య సభను విజయవంతం చేయాలి



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి:** జూన్ 4న జరిగే బహుజన సభ చైతన్య సభను విజయవంతం చేయాలని రూరల్ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ కల శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా డాక్టర్.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్చార్జి కల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు అరిగోశలు పడుతూ, బాధపడుతున్న ప్రజల పక్షాన కొట్లాడుతున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ బహుజన రాజ్యాధికార యాత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర నలుమూలలా ప్రతిపల్లెను చేరుకొని వారి సాధక, బాధకాలు వింటూ భరోసనిస్తున్నారని తెలిపారు. మన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి దౌర్జన్య పాలనను ఎదిరించడానికి, ఎండ కట్టడానికి ఈ సభకు విచ్చేస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు అలాగే సబ్బండ వర్గాలు మహిళలు రైతులు, కార్మికులు, కర్షకులు చిరు వ్యాపారులు, గల్ఫ్ కార్మికులు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అనంతరం జూన్ 4 నిర్వహించే బహుజన చైతన్య సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి గంగాధర్ ఉపాధ్యక్షులు సిలుమల గణేష్ ట్రెజరర్ హరీష్ , రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ , అధ్యక్షులు పోతే ప్రవీణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిన్న సంపత్, డిచ్పల్లి మండల కన్వీనర్ బాబురావు, స్థానిక నాయకులు జిన్న భూమన్న హర్షద్ , సోషల్ మీడియా కన్వీనర్ రణవీర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాచార కరదీపిక పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

**నకిరేకల్ - విశాలభారతి :** చిట్యాల మండలం సమాచార కరదీపిక పుస్తకాన్ని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. చిట్యాల మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొంతమంది పత్రిక విలేకరులు రూపొందించిన సమాచార కర దీపిక పుస్తకాన్ని నకిరేకల్ పట్టణంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా సమాచార కరదీపిక పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని అన్నారు.

## సమాజంలో చెడును అరికట్టే బలం సాహిత్యానికి ఉంది



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** సమాజంలో చెడును అరికట్టే బలం సాహిత్యానికి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. జిల్లాలో తరతరాల నుంచి అద్భుతమైన సాహిత్య సంపద దాగి ఉందన్నారు. బుధవారం కంటేశ్వర్ బైపాస్ లోని లహరి ఇంటర్నేషన్ లో జరిగిన హరిదా రచయితల సంఘం ఐదవ మహాసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న చెడును అడ్డుకట్టి బలం సాహిత్యానికి ఉందన్నారు. ఇందురులో కవులు వర్ధిల్లాలాలని నినదించారు. నిజామాబాద్ కు ఉన్న గొప్ప గుణం పోరాట స్ఫూర్తి అని అన్నారు. దాశరథి జైలు గోడలపై బొగ్గుతో తెలంగాణ కోటి రతనాల వీణ అని రాసి ఉద్యమానికి ప్రాణం పోశారని గుర్తు చేశారు. చారిత్రాత్మక ఖిల్లా జైలును ఎమ్మెల్సీ నిధులు రూ.40 లక్షలతో టూరిజం పైంటుగా తీర్చి దిద్దే బాధ్యత తనేదనని అన్నారు. హరిదా లాంటి సాహిత్య సంఘానికి ఒక వేదికను ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఒక పుస్తకాన్ని చదివితే అది మన జీవితాన్ని చదివినట్లు ఉంటదని, భావితారలను లుక్ కల్చర్ కంటే బుక్ కల్చర్ అలవర్చాలని పేర్కొన్నారు.

వి.నరసింహా రెడ్డి, కవి, గజల్ రచయిత, తెలంగాణ భాష సాహిత్యంలో పంచరెడ్డి లక్ష్మణ్, వచన కవితలు పి.మాధవి లత, సాహిత్య విమర్శలో డాక్టర్ త్రివేణి, వచన కవితలో నరాల సుధాకర్, బంజారా సాహిత్యంలో రమేష్ కార్తీక్ నాయక్, యువ సాహిత్య పురస్కారం కళ్లెం నవీన్ రెడ్డి, సాహిత్య సేవలో మేక రంగస్వామి, కళా సాహిత్యంలో దారం గంగాధర్, పోలీస్ కవి తొగర్ల సురేష్ మొదలైన వారు హరిదా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా బలగం ఫేమ్ రచ్చరవి చేసిన కామెడీ షో పలువురిని అలరించింది.హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత, గౌరవ అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, జడ్పి చైర్మన్ విట్టల్ రావు, టీ.ఎస్.డబ్ల్యూ. సీ.డీ.సీ ఆకుల లలిత, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, ఆత్మీయ అతిథులుగా జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరం శంకర్, ప్రత్యేక అతిథులుగా ఖ్యాతం సంతోష్, మారయ్య గౌడ్, హాస్యనటుడు రచ్చ రవి, కవి, వీ.పీ. చందన్ రావు, కాసర్ల నరేష్ రావు, ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రసాద్, కోశాధికారి తిరుమల శ్రీనివాస్ ఆర్య, వెంకన్న గారి జ్యోతి, గొప్ప ప్రసాద్, కంకణాల రాజేశ్వర్, మద్దుకూరి సాయిబాబు, రమేష్, లక్ష్మణ్ కవులు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్సిటీలో అకాడమిక్ వాతావరణాన్ని పెంపొందించాలి

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** తెలంగాణ యూనివర్సిటీలో జరుగుతున్న వివాదాలపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో అకాడమిక్ వాతావరం పెంపొందించాలని పిడి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్. యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం. నరేందర్, కర్క గణేష్ మరియు ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ ప్రెసిడెంట్ లావిశెట్టి ప్రసాద్ లు మాట్లాడుతూ,

తెలంగాణ యూనివర్సిటీలో జరుగుతున్న వివాదాల కారణంగా పరిపాలన స్తంభించి, అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యంగా రిజిస్ట్రార్ పోస్టు కేంద్రంగా ఈ వివాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వీసీ, ఈసీ, నవీన్ మిట్టల్ లు యూనివర్సిటీ విద్యార్థుల ప్రయోజనాలను గాలికొదిలి, తమ మాటే నెగ్గాలని ఎవరికి వారు ప్రయత్నిస్తుండడం వివాదాలకు ప్రధాన కారణమ న్నారు. ఎవరికి అనుకూలమైన వ్యక్తిని వారు, రిజిష్ట్రార్ గా పెట్టుకుని యూనివర్సిటీ పై ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీసీ,ఈసీ మరియు నవీన్ మిట్టల్ ల మధ్య జరుగుతున్న అంతర్గత పోరులో యూనివర్సిటీ ప్రతిష్ట మరింత దిగజారిందన్నారు. విద్య, పరిశోధనలకు నిలయంగా ఉండాల్సిన యూనివర్సిటీ, వివాదాలకు నిలయంగా మారిందని అన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో జరుగుతున్న వివాదాలకు చెక్ పెట్టాలన్నారు. 2017 నుండి తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన అన్ని రకాల నియమాకాలు, పదోన్నతులపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ నియామకాలు, పదోన్నతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూని వర్సిటీలో అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు,మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి మరియు సీఎం కూతురు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ యూనివర్సిటీ పై స్పందించి విద్యార్థులకు, యూనివర్సిటీకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అశూర్, అనిల్ ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి సంధ్య, దినేష్ చిత్రులు పాల్గొన్నారు.




## క్రీడల్లో గెలుపోవటములను సమానంగా తీసుకోవాలి

**శేరిలింగంపల్లి-విశాలభారతి :** క్రీడల్లో గెలుకోవడంలను సమానంగా తీసుకొని ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి విజేతలకు బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని ఓటమి గెలుపుకు నాంది అవుతుందన్నారు.మొదటిసారి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. కసితో ఓటమిని విజయంగా మార్చుకునే శక్తి ఒక క్రీడాకారునికే ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడల కోసం సబ్ కమిటీని ఏర్పాటు చేసారని,తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా,మట్టిలో మాణిక్యాలను వెలికితీసే విధంగా నూతన క్రీడా పాలసీ రూపొందిస్తున్నట్లు తెలిపారు.విశ్వ వేదికలపై సత్తా చాటుతున్న క్రీడాకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ సముచితమైన రీతిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నారని,క్రీడాకారులకు ఇది మరింత ప్రేరణ ఇస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో క్రీడలు, ఆడటానికి ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసారని తెలిపారు. విజయవంతంగా క్రీడలు నిర్వహించిన అధికారులకు మంత్రి అభినందించారు.గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు, ఓడిన వారికి బెస్టాఫ్ లక్ చెప్పారు.హాకీలో విన్నర్స్ గా నిలచిన సంగారెడ్డి,రన్నర్స్ నిజామాబాద్ మూడో స్థానం సాధించిన హైదరాబాద్ జట్లకు,మహిళల ఫుట్ బాల్ లో విన్నర్ గా నిలిచిన ఖమ్మం జిల్లా,రన్నరప్ నల్గొండ,మూడో స్థానం సాధించిన నిజామాబాద్ జట్లకు,ఫుట్ బాల్ బాలురలో మొదటి స్థానం సాధించిన హైదరాబాద్, ద్వితీయ స్థానం లో నిలచిన గద్వాల్ జిల్లా,మూడో స్థానం ఉన్న సంగారెడ్డి జిల్లా జట్లకు మంత్రి బహుమతులు ప్రధానం చేసారు.

## అన్నా వెల్కమ్...

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** రాజకీయ ప్రత్యర్థులు ఓ కార్యక్రమంలో కలుసుకొని ఆత్మీయంగా పలకరించు కోవడం చర్చనీయాంశంగా మారింది. బుధవారం టిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నిజామాబాద్ లోని బిజెపి జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీ నరసయ్య గృహప్రవేశానికి ఇరువురు నాయకులు హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సంజయ్ అన్న వెల్కమ్ టూ నిజామాబాద్ అంటూ స్వాగతం పలికారు. అనంతరం నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు బస్వ లక్ష్మీనరసయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుంట్ల కవిత తిరిగి వెళుతుండగా మళ్లీ బండి సంజయ్ ఎదురుగా రావడంతో బండి సంజయ్ కి కవిత వెంబట ఉన్న అర్బన్ ఎమ్మెల్యే బిగల గణేష్ గుప్తాను, కార్పొరేటర్ లను, మేయర్ నీతు కిరణ్ ను పరిచయం చేశారు. వారికి బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ నమస్కరించారు. నిత్యం ఒకరిపై ఈ నొకరు రాజకీయపరంగా ఆరోపించుకునే వ్యక్తులు ఒకే వేదిక మీద కలవడం చర్చనీయాంశంగా మారింది.

**ఎంపీ అరవింద్ గైర్హాజర్.**

ఈ కార్యక్రమానికి ఎంపీ తరంపై అరవింద్ గైర్హాజర్ కావడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బిజెపి నాయకులు, జిల్లా ఇన్చార్జులు హాజరయ్యారు. గతంలో బస్వ లక్ష్మి నరసయ్య బీఆర్ఎస్ పార్టీలో ఉండి బిజెపి పార్టీలో చేయడంతో ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. కొద్దికాలంగా ఎంపీ అరవింద్ తో ఆయనకు పోసగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.



## క్రీడా ప్రాంగణాలని వినియోగించుకోవాలి



**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వేసవి హాకీ శిక్షణా శిబిరాన్ని ముగింపు కార్యక్రమంలో చిట్యాల జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, చిట్యాల మండలం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్ ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్ పాల్గొని వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం మరియు ఆట సామాగ్రి అందజేశారు. జడ్పిటిసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ క్రీడా ప్రాంగణాలను వినియోగించుకొవాలని అన్నారు. ఎంపిటిసి సత్తయ్య మాట్లాడుతూ క్రీడల పట్ల మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఉన్నత స్థాయికి ఎదిగేలా క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి-విశాలభారతి :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రచురించిన గోడ పత్రికను బుధవారం టిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇషాన్ అహ్మద్ ఖాన్ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈసంద్భంగా మాట్లాడుతూ ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 1988 వ సంవత్సరము నుండి పొగాకు వ్యతిరేక దినోత్సవం ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం నినాదం మనకు ఆహారం కావాలి పొగాకు కాదు దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచంలో పొగాకు ఉత్పత్తుల వినియోగదారులు రోజురోజుకూ పెరుగుతున్నారని దీనివలన అనారోగ్యానికి గురికావడమే కాకుండా ఆర్థిక నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవిస్తుండడంతో ప్రపంచంలో ప్రతి యేడు దాదాపుగా ఎనిమిది మిలియన్ల ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని తెలిపారు.కనుక నష్టనివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రజలలో అవగాహన తెచ్చి పొగాకు,పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించడమే దీని ప్రధాన ఉద్యేశంగాకృషి చేస్తుందన్నారు.పొగాకు, పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వలన ఊపిరితిత్తులు,గొంతు క్యాన్సర్, గుండెపోటు, రక్తపోటు,మధుమేహం,కంటి చూపు మందగించడం లాంటి 21 వ్యాధులు సంభవిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**కోదాడ - విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను కోదాడ నియోజకవర్గంలో వైభవంగా నిర్వహిద్దాం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, నాయకులతో నియోజకవర్గస్థాయి సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ మారు మూల పల్లెల్లో అభివృద్ధి జాతర కొనసాగుతుందన్నారు. ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయి ఫలాలు అందుకున్న వారు ఈ ఉత్సవాలలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఏడు దశాబ్దాల కల సాకారమైన వేళ యావత్ తెలంగాణ సమాజం సంబరంగా రాష్ట్ర అవతరణ సంబురాలు జరుపు కునేందుకు సన్నద్ధమౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మా మధుసూదన్, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, బిందు నరేందర్ రెడ్డి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు జానీమియా, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, శీలం సైదులు, కొండ సైదయ్య, పల్లా నర్సిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంత సైదయ్య, శెట్టి సురేష్ నాయుడు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, వెంకటప్పయ్య, బడేటి చంద్రయ్య, గన్న నరసింహారావు, కొంపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## పుష్ప 2" మూవీ ఆర్టిస్టులతో వెళ్తున్న బస్సుకు ప్రమాదం

**నల్గొండ - విశాలభారతి :** నార్కట్ పల్లి వద్ద ఆర్టీసి బస్సును వెనకనుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్నది. ట్రావెల్స్ లో ప్రయాణం చేస్తున్న పలువురు పుష్ప 2 మూవీ ఆర్టిస్టులకు గాయాలయ్యాయి. షూటింగ్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదంతో హైద్రాబాద్ విజయవాడ నేషనల్ హైవేపై కాసేపు ట్రాఫిక్ జాం అయ్యింది.

## దేశానికి దిక్సూచి తెలంగాణ రాష్ట్రం : ఎమ్మెల్యే చిరుమర్తి

**నకిరేకల్ - విశాలభారతి :** దేశమే అబ్బురపడేలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నాడు నకిరేకల్ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తో కలిసి నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులకి పలు సూచనలు చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన సీఎం కేసీఆర్ ప్రగతిని, సాధించిన విజయాలను ప్రజలందరికీ తెలిసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. ఈ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని అన్నారు.విద్యా, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, స్త్రీ శిశు సంక్షేమం, విద్యుత్, నీటిపారుదల, అమరవీరుల సంస్మరణ, సంక్షేమ పథకాలు వంటి ప్రతి శాఖ అధికారులు దశాబ్ది ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి దిగ్విజయం చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మరియు పరిస్థితులు ప్రభుత్వ పథకాలు ఏ విధంగా ఉన్నాయి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ విధంగా



అభివృద్ధి చెందింది అనే విషయాలను సుష్పష్టంగా ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి లా మారిందని అలాంటి అభివృద్ధిని సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. అనంతరం చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన చిట్యాల మండల సమాచార కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, నార్కట్పల్లి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, నకిరేకల్ జడ్పిటిసి ధనలక్ష్మి నగేష్ చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపాలిటీ కమిషనర్లు మందడి రామ దుర్గారెడ్డి, బాలాజీ, తహసిల్దార్ లు జక్కర్తి శ్రీనివాస్, ప్రసాద్, సిడిపిఓ శైలజ, ఎంపీవో పద్మ, ఏపీవో శ్రీలత, నాయకులు బెల్లి సత్తయ్య, జిట్ట బొందయ్య, జిట్టా చంద్రకాంత్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**నల్లగొండ - విశాలభారతి :** నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న నిందితులను మునుగోడు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి 8 క్వింటాల 45 కిలోల ముడి పత్తి విత్తనాలు,444 ప్యాకెట్లు (2 క్వింటాలు) స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అపూర్వరావు కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యస్.పిమాట్లాడుతూ మునుగోడు యస్.ఐ సతీష్ రెడ్డి మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మునుగోడు బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనపడగా వారి వద్దకు వెళ్ళి తనికి చేయగా వారి వద్ద ఎటువంటి ఆదారాలు లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లను కలిగి ఉన్నారు. వెంటనే వ్యవసాయ అదికారులను పిలిపించి చెక్ చేయగా వారు నకిలీ విత్తనాలు అని తెలపగా వీరిని అదుపులోకి తీసుకొని విచారించగ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనికి చెందిన కర్నాటి మధుసూదన్ రెడ్డి, తండ్రి:బాల్ రెడ్డి, గురిజాల వీర బాబు, తండ్రి: యేసు ప్రసాద రావు వీరు గత కొంత కాలంగా నంద్యాల పరిసర ప్రాంతాలలో రైతుల వద్ద నుండి తక్కువ ధరకు పత్తి విత్తనాలు కొని గుంటూర్ కు తరలించి అక్కడ హరి కృష్ణ రెడ్డి కి చెందిన పాత మిల్లు నందు వీర బాబుతో కలిసి ప్రాసెస్ చేసి తమ వద్ద ఉన్నటువంటి గుర్తింపు లేని మేఘనా మరియు అరుణోదయ పేరుతో పది ఫ్యాకెట్లలో ఫ్యాక్ చేసి



గుంటూరు నుండి మునుగోడు కు తీసుకొని వచ్చి ఇక్కడ రైతులకు మరియు డీలర్ లకు చూపించి అమ్మటానికి రాగా పట్టుబడి చేయటం జరిగింది. తర్వాత వీరు చెప్పిన వివరాల మేరకు హరి కృష్ణ రెడ్డి కి చెందిన పాత మిల్లు నుండి మిగిలిన నకిలీ విత్తనాలను స్వాదీనము చేసుకోని నిందితులను రిమాండ్ కి పంపడం జరుగుతుందని తెలిపారు.

**నిందితుల వివరాలు**

1.కర్నాటి మధుసూదన్ రెడ్డి, తండ్రి: బాల్ రెడ్డి, వయస్సు: 50 సం;వృతి: వ్యవసాయం, గ్రామం: గోవిందిన్న, తాలూకా:ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా.

2. గురిజాల వీర బాబు, తండ్రి: యేసు ప్రసాద రావు, వయస్సు: 40 సం; వృతి: వ్యవసాయం, గ్రామం: గండేపల్లి ,మండలం: తాళ్ళూరు, తూర్పు గోదావరి జిల్లా. గతంలో కర్నాటి మధుసూదన్ రెడ్డి పై నకిలీ విత్తనాలు అమ్ముతూ పట్టుబడి రెండు సార్లు పి.డి ఆక్ట్ నమోదు చేసి జైలు కి వెళ్ళి రావడం జరిగింది.ఈ కేసులో నిందితులను పట్టుకున్న నల్లగొండ డి.యస్.పి అద్వర్యంలో చండూర్ సి.ఐ అశోక్ రెడ్డి, మునుగోడు యస్.ఐ సతీష్ రెడ్డి,కట్టంగూర్ యస్.ఐ విజయ్, సిబ్బంది నాగరాజు, రామ నరసింహ లని యస్.పి అపూర్వ రావు అభినందించారు.

# పటాన్‌చెరు



## పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు

**పటాన్ చెరు-విశాలభారతి** పారిశ్రామిక రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల మూలంగా జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలకు రాష్ట్రం కేంద్రబిందువుగా మారిందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ ఆరవ తేదీన నిర్వహించబోయే పారిశ్రామిక ప్రగతి ఉత్సవం పై పరిశ్రమల శాఖ అధికారులతో బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఒడిదుడులకు లోనైందని అన్నారు. తీవ్ర విద్యుత్ కోతల మూలంగా వేలాదిమంది కార్మికుల ఉపాధి కోల్పోవడంతో పాటు భారీ పరిశ్రమలు మూసివేయబడ్డాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన వివిధ సంస్కరణల మూలంగా జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఒకవైపు ఫార్మా, మెడికల్ డివైస్, ఎల్ఈడి పార్కులతో పాటు మరోవైపు సాఫ్ట్వేర్ రంగ పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రశాంత్, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ అనురాధ, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ లు గీత, పటాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇక్రిసాట్ కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటాం

○ కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు-విశాలభారతి** ఇక్రిసాట్ కాంట్రాక్టు కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విత్తనాలు పెంచాలని కోరుతూ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా చేపట్టారు. కాటా శ్రీనివాస్ గౌడ్ ధర్నాలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే కార్మికుల వేతనం పెంచాలని, కార్మికుల డిమాండ్లన్నింటిని పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని కాట శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ ఆర్.డీ చంద్రశేఖర్, 111 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రామచంద్రాపురం మహిళా ప్రెసిడెంట్ శాంతమ్మ, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, పీటర్, రెహమాన్, నవీన్ గౌడ్, ఆనంద్ గౌడ్, అజారుద్దీన్, పాషా, హమీద్, సామ్రాట్, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షం అయ్యింది

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి:**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రైతులకు పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కమ్మర్పల్లి మండలానికి చెందిన బిజెపి, బీఎస్పీ,కాంగ్రెస్ నాయకులు రైతు నాయకులు స్వచ్ఛందంగా భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా రైతుల కొరకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డి వెంట నడవడానికి నిర్ణయించుకొని కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి, బీఎస్పీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు నాయకులు బుధవారం నాడు హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షం అయ్యిందన్నారు. రైతులు,పేదలు రెండు కండ్లుగా సీఎం కేసిఆర్ సంక్షేమ పాలన అం



దిస్తున్నారని, నేడుఅన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆయన దార్శనిక పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా ఉన్నదన్నారు. యావత్ భారత దేశం తెలంగాణ అభివృద్ధి మోడల్ వైపు ఆసక్తిగా చూస్తోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ మోడల్ అభివృద్ధి పాలన కావాలని కోరుకుంటు న్నారని,కేసిఆర్ నాయకత్వమే దేశానికి,రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పన్నాల గంగారెడ్డి,ముత్యాల లక్ష్మణ్ గౌడ్ బీజేపీ నుండి,సింగిరెడ్డి ముత్యం రెడ్డి,సింగిరెడ్డి గంగారెడ్డి,కూలిపాటి గంగారెడ్డి,గోవింద్ గంగాధర్ బీఎస్పీ నుండి,కొమ్ములు కిషన్ కాంగ్రెస్ నుండి,రైతు నాయకులు కొమ్ములు రాజేందర్,కొమ్ములు శ్రీధర్, కొమ్ములు మహిపాల్, సింగిరెడ్డి బాలకృష్ణ,సింగిరెడ్డి బాల్ రెడ్డి,వేముల మోహన్ రెడ్డి,వేముల శివారెడ్డి, రేంజర్ల రోహిత్ రెడ్డి,సింగిరెడ్డి జలపతి రెడ్డి,గోపిడి రాజేందర్,సంత రాజేందర్, కొమ్ముల రాజేందర్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ రేగుంట దేవేందర్,కమ్మర్పల్లి సర్పంచ్ గడ్డం స్వామి,అహ్మద్,లుక్కా గంగాధర్,బద్దం చిన్నారెడ్డి,బద్రి రాజేశ్వర్,హల్దే శ్రీనివాస్,సుమన్,సంత రాజేశ్వర్,పాషా కో అప్షన్,సుధాకర్,హరీష్ రెడ్డి,మహేందర్,బొడ దేవేందర్,సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓజా మూవీ ప్రారంభోత్సవం

**నల్గొండ - విశాల భారతి :** నల్లగొండ పిల్మ్ మేకర్స్ అసోసియేషన్స్ అధర్యంలో (తెలుగు సినిమా) ఓజా మూవీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయ సోమేశ్వర ఆలయంలో తన చేతుల మీదుగా మూవీను ప్రారంభం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎలాంటి అవంతరాయం లేకుండా మూవీ అంతకూడా పూర్తి చేసుకొని థియేటర్ లో విడుదల చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలిపారు.

## ఎన్ఎంఆర్ యువసేన ఆర్థిక సాయం

**పటాన్ చెరు-విశాలభారతి** బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితురాలికి ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.పటాన్ చెరు మండలం పాశమైలారంలోని పార్లే ఆగ్రో కంపెనీలో పని చేస్తున్న కార్మికుడు సికిందర్ కుమార్తె కీర్తి కుమారి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నది. విషయాన్ని తెలుసుకొన్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు వెంకటేశ్, మిత్రులు కలసి 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకొని యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు



తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం చారి, సతీశ్ కుమార్, రవి,.లక్ష్మణ్, అంజయ్య గౌడ్, ప్రభూ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపనకు 'కాట' 50,000 విరాళం

**పటాన్ చెరు-విశాలభారతి** విగ్రహాల ప్రతిష్టాపనకు కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ విరాళం అందజేశారు. జిన్నారం మండలం పెద్దమ్మగూడెం గ్రామంలో జూన్ 3 నుండి 7 వరకు జరగబోయే నవగ్రహ, బొడ్రాయి, లింగమయ్య, ఉరడమ్మ, గాలి పోచమ్మ, ప్రతిష్ఠాపన మహోత్సవానికి 50,000/ రూపాయలు విరాళం అందించి ఆయన దైవభక్తిని చాటుకున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డె క్రిష్ణ, మాజీ



మండల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, పెద్దమ్మగూడెం గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఐకెపి వివో ల వేతనాల పెంపుకు మంత్రుల హామీ

**చర్ల - విశాలభారతి :** సమ్మె విరమించిన వివో ఏలు గత 45 రోజులుగా వేసవి ఎండల తీవ్రతను తట్టుకొని నిరవధిక సమ్మె చేస్తూ అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన ఐకెపి వివో ఎలా వేతనాలు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రులు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు.




మే 29న సమ్మెలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఐకెపి వివో ఏలు నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న వేలాదిగా హైదరాబాద్ తరలి వెళ్లారు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి వివో ఏ లను అక్రమంగా అరెస్టు చేసినప్పటికీ వేలాది మంది ఐకెపి వివో ఏలు హైదరాబాద్ తరలి వెళ్లారు ధర్నా అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుండి చర్చలకు పిలుపు వచ్చింది. ఈ మేరకు 30వ తేదీన ఐకెపి వివో ఎయూనియన్ రాష్ట్ర నాయకత్వం మంత్రుల తోటి చర్చలు జరిపింది చర్చలు సానుకూలంగా జరిగి ప్రభుత్వం నుండి వేతనాల పెంపుదలకు హామీ లభించింది అదేవిధంగా గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి లైవ్ మీటింగ్లు రద్దు చేయాలి పని భారం తగ్గించాలి తదితర డిమాండ్ల పైన సర్ఫ్ సీఈఓ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఇతర అధికారులతోటి సిఐటియు ఐకెపి వివో ఎ యూనియన్ నాయకులతో త్వరలోనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు ఈ హామీపై ఐకెపి వివో ఏల యూనియన్ రాష్ట్ర కమిటీ చర్చించి అన్ని మండలాలు జిల్లా కమిటీల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని 45 రోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయాలని సమ్మెను విరమించి విధుల్లో చేరాలని నిర్ణయించారు యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు చర్ల మండలంలో 45 రోజులుగా సమ్మెలో ఉన్న వివో ఏ లతో చర్చల సారాంశాన్ని వివరించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి సమ్మెను విరమింప చేశారు.

## రెడ్డిల కోసం రెడ్డి ముఖ్యమంత్రిలు చేయలేనిది కేసీఆర్ చేస్తుండు

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** ఒక ఊరిలో రెడ్డి బాగుంటే ఆ ఊర్లో అందరూ బాగుంటారని సీఎం కేసీఆర్ ప్రగాఢంగా విశ్వసిస్తారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. రెడ్డి ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా రెడ్డి సమాజం బాగుకోసం కేసీఆర్ వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి విద్యా ప్రచారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రెడ్డి, ఇతర విద్యార్థుల కొరకు రెడ్డి హాస్టల్ విద్యాలయం సంక్షేమ భవనం నిర్మాణం, భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు.. రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి ట్రస్ట్ హైదరాబాదులో 150 కోట్ల విలువైన 15 ఎకరాల భూమి సీఎం కేసీఆర్ విరాళంగా ఇచ్చారన్నారు. రెడ్డి భవన నిర్మాణం కోసం 11 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. మర్రి చిన్నారెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి లాంటి రాష్ట్ర రెడ్డి ముఖ్యమంత్రి కూడా రెడ్డి సమాజం కోసం ఏమి చేయలేదని అన్నారు. చాలామంది చాలా రకాలుగా ప్రచారం చేస్తారని కానీ రెడ్డి సమాజం బాగుకోసం అన్ని విధాల సహకరిస్తున్న కేసిఆర్ కు అండగా నిలబడాలని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో ఆర్ బి వి ఆర్ ఆర్ సొసైటీ సభ్యుల కోసం పేద రెడ్డి ఇతర విద్యార్థుల కొరకు రెండు ఎకరాల భూమి విరాళంగా ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కి రెడ్డి సామాజిక పక్షాన ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులు చదువు కోసం ఆర్ బి వి ఆర్ శెట్టి చేపడుతున్న కొనసాగుతుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారం తెలిపారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన రఘున్న

**హుజూర్ నగర్ - విశాలభారతి :** హుజూర్ నగర్ పట్టణ పరిధిలో గల సాయిబాబా కళ్యాణ మండపంలో యాతవాకిళ్ల గ్రామ వాసి కీసరి వెంకన్న శైలజ ల కుమార్తె రుచిత వివాహ మహోత్సవంలో ఓజో ఫౌండేషన్ ఛైర్మన్ హుజూర్ నగర్ కాబోయే ఎమ్మెల్యే పిల్లుట్ల రఘున్న పాల్గొన్నారు. అనంతరం పట్టు చీర బహుకరించి నూతన వధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి కుక్కల వెంకన్న,యల్లావుల శివశంకర్ యాదవ్, బొమ్మకంటి సైదులు ముదిరాజ్,ఆకారపు నవీన్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ దందా

- కాలనీలలో అధిక స్పీడ్ లో ఇసుక ట్రాక్టర్లు
- భయాందోళనలో స్థానిక ప్రజలు
- పట్టించుకోని అధికారులు




**విశాల భారతి - భద్రాచలం :** గోదావరి ఇసుకను పట్టపగలే ఏ అనుమతులు లేకుండా కొందరు టాక్టర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్లు ప్రమాదాలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వివిధ కాలనీలలో ఓవర్స్పీడ్ తో టాక్టర్లు తమ అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాక్టర్లు అదుపుతప్పి దేనికో దాన్ని గుద్దుతున్నాయని బోల్తా పడుతున్నాయని అయినా అధికారులు వాటిపైన ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం పిసా చట్టం ప్రకారం గిరిజనులకు గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ కమిటీ తీర్మానంతో ఇష్కరిచ్చులు ఏర్పాటు చేయాలని కానీ అధికారులు ఆ పని చేయట్లేదని ఇదే అదునుగా భావించిన ఇసుక ట్రాక్టర్ల యజమాన్యం సిండికేట్ గా ఏర్పడి సహజ వనరులైన ఇసుకను దొంగతనంగా పట్టపగలే యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాను ఇష్టానుసారంగా ట్రాక్టర్లు తో 4000 నుంచి 5000 దాకా పట్టణంలో అమ్ముకుంటున్నారని పట్టణ ప్రజలు వాళ్ల బాధని తెలిపారు. ట్రాక్టర్ల యాజమాన్యం సిండికేట్ గా ఏర్పడి రోజు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని అక్రమ ఇసుక మాఫియా ను అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం శోషనీయమని పట్టణ ప్రజలు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లు ఎక్కడబడితే అక్కడే బోల్తా పడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నిస్తున్నారు ? పక్కనే ఉన్న గోదావరి ఇసుక అక్రమ రవాణా వలన టాక్టర్ల యాజమాన్యం సిండికేట్గా ఏర్పడి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని పక్కనే గోదావరి ఉన్న ఇసుక కొనలేక పోతున్నామని సామాన్య , మధ్యతరగతి ప్రజలు వారి బాధని వ్యక్తపరిచారు. ఏజెన్సీలో చట్టాలు ఉన్నా కూడా అమలు కావటం లేదని ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు దొంగ ఇసుక రవాణా అరికట్టాలని ఇసుకను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని పీసా చట్టం ప్రకారం గ్రామ సభను ఏర్పాటు చేసి గిరిజనులకు సొసైటీని అప్ప చెప్పాలని ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి 300 నుంచి 500 లోపు ఇసుకను ప్రభుత్వమే ధరను నిర్ణయించి పట్టణంలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇసుక అక్రమ రవాణాను చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో ఇస్కామాఫియాని లేకుండా చేసి గోదావరి ఇసుకను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సాంఘిక ఆర్థిక అసమానతలు తొలగించాలి



**మునగాల - విశాలభారతి :** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఎపిజెబి మహనీయుల విగ్రహాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధ, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్, డా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన సోషలిస్ట్ పార్టీ అధినేత మందకృష్ణ మాదిగ, ప్రొ కాసిం, ప్రొ సూరేపల్లి సుజాత, భరత భూషణ్ హాజరై మహనీయుల విగ్రహాల ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతు వేల సంవత్సరాల నుండి దేశంలో కొనసాగుతున్న సాంఘిక ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ముందుకు సాగిన మహనీయులు గౌతమ్ బుద్ధుడు. సమాజ హితం కోసం సర్వ సుఖాలను త్యాగం చేసిన మహోన్నతుడు గౌతమ బుద్ధుడని కొనియాడారు. మానవ వికాసానికి హేతుబద్ధమైన గొప్ప జీవన మార్గాన్ని ఆయన ప్రపంచానికి అందించారని కీర్తించారు. నిమ్న జాతులకు గౌరవప్రదమైన వెలుగును నింపడానికి మొట్టమొదటి పాఠశాలను స్థాపించి, తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా నియమించిన విద్యాప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అటువంటి చిరస్మరణీయుల చరిత్ర వర్తమానానికి అందించాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. చదువుతోటే పురోగతి సాధ్యం అని మొదట గుర్తించింది పూలే అని ఆయన గుర్తు చేశారు. చదువు లేక పోవడంతో పాటు కులాల పునాదుల మీద నిర్మాణం జరిగిన భారతదేశం మీదకు వైశాల్యంలో గాని, జనాభా పరంగా గాని నూరో వంతు కుడా లేని దేశాలు దండయాత్ర సాగించయన్నారు. అటువంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ఉన్నతి కేగిన రత్నాలలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరు అని వారు కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాలతో పాటు పేదలైన అగ్రకులాల ప్రజలకు కూడా మానవీయ పాలన అందిస్తున్నారు. అంబేద్కర్ మహానుభావుడు కలలుగన్న భారతదేశంలో భిన్నత్వంతో కూడిన ప్రత్యేక ప్రజాస్వామిక లక్షణం ఉన్నది. ఫెడరల్ స్ఫూర్తిని అమలు చేయడం ద్వారా మాత్రమే అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించబడుతాయనే అంబేద్కర్ స్ఫూర్తి మమ్మల్ని నడిపిస్తున్నదని భారత దేశ ప్రజలు కుల, మత, లింగ, ప్రాంతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు సమానంగా గౌరవించబడి, అందరికీ సమాన అవకాశాలు కల్పించబడడమే నిజమైన భారతీయత. ఆనాడే నిజ భారతం ఆవిష్కృతమౌతుందాని అన్నారు. ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు గణపవరం సర్పంచ్ విజయ విగ్రహ దాతలు విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు సైదులు, సూరేపల్లి వెంకటేశ్వర్లు, పోడెటి చంద్రయ్య, బచ్చల కూర జార్జి, అంజయ్య, వెంకయ్య, యం వెంకయ్య, మనోజ్ కుమార్, రమేష్, జాన్ విల్సన్, ఏపూరి రాజు, ఎల్ పి శీను, జితేందర్ రెడ్డి, నెమ్మది శ్రీనివాసరావు, కె ఆంజనేయులు, ప్రజా సంఘాలు, దళిత బహుజన సామాజిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**మేడిపల్లి - విశాలభారతి :** నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వంద శాతం ఉద్యోగం కల్పించే వరకు బాధ్యత తీసుకునే నిర్మాణ్ సంస్థ మరో అవకాశం కల్పించనుంది. హెచ్ టీ ఎమ్ ఎల్, సి ఎస్ ఎస్, జావా స్క్రిప్ట్, టెక్నికల్ ప్రాజెక్ట్, స్టాప్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంగ్లీష్ భాషా, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ తదితర వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపినారు. ఈ శిక్షణ తరగతులు మూడు నెలల పాటు ఉంటుంది. బీటెక్, ఎంటెక్, బిసీఏ, ఎమ్ సీఏ, బిఎస్సీ, ఎమ్ ఎస్సీ విద్యార్థులతో 2020 23 బ్యాచ్ వాళ్లు వినియోగించుకోవాలని సూచించారు. 18 నుండి 27 ఏళ్ల వయసు మధ్యలో వాళ్ళై ఉండాలి. పూర్తి వివరాల కోసం 8008088392 / 9676165727 నంబర్లకు సంప్రదించగలరు.

# కొత్త కొండాపురం త్రాగునీటి సమస్య పరిష్కరించాలి



**మణుగూరు- విశాలభారతి :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పునరావాస కొత్త కొండాపురంలో నెలకొన్న త్రాగునీటి సమస్య స్మశాన వాటిక స్థలం కేటాయింపు, అంతర్గత రోడ్లు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సిఎస్ఆర్ నిధులు కేటాయింపుకు సింగరేణి యాజమాన్యానికి ఎమ్మెల్యే ద్వారా లేఖ ఇవ్వాలని అభ్యర్థిస్తూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బుధవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు అనుబంధ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ ఓసి2 విస్తరణలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం సమీపంలో కొత్త కొండాపురం పునరావాస గ్రామాన్ని నిర్మించుకున్నారని సింగరేణి ఆధ్వర్యంలో గ్రామంలో 20 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన త్రాగునీటి సౌకర్యం పైప్ లైన్ నీటి సరఫరా లో ఇబ్బంది తలెత్తుతోందనీ నీరు సరిగా సరఫరా కాక గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితనీ వేసవి కావడంతో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ ఈ విషయమై ఇటీవల స్థానిక సింగరేణి జిఎం ని కలవగా ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు వస్తే సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పైప్ లైన్ మార్పిస్తామని తెలిపారనీ దయచేసి కాంతారావు స్పందించి కొత్త కొండాపురం గ్రామానికి తాగునీరు సక్రమంగా సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు అలాగే స్మశాన వాటికకు స్థలం లేకపోవటంతో ఇబ్బంది అవుతోందనీ గతంలో జిల్లా కలెక్టర్ కి సింగరేణి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదనీ ఎవరికివారు తమ పరిధి కాదని తప్పించుకుంటున్నారని దయచేసి మీ ద్వారా హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించే విధంగా రెవెన్యూ శాఖకు మరియు సింగరేణికి మణుగూరు మున్సిపాలిటీ వారికి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నామన్నారు అలాగే అంతర్గత రోడ్లు మురుగునీటి కాలువలకు సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు కేటాయించారని త్వరగతిన పనులు ప్రారంభించెలా ఎమ్మెల్యే చొరవ చూపాలని ఆయన కోరారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడుతాననీ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి భేటీకి సహకరించిన టీబీజీకే నాయకులు ప్రభాకర్ రావు కి బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాటి బోయిన నరసింహారావు, కే రవీందర్, కె కృష్ణ, ఎస్ వెంకటరమణ, కె నాగస్వరూప, తాటి ఝాన్సీ రాణి, కే భారతి ,కే సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12 న విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇవ్వాలి

**మణుగూరు - విశాలభారతి :** మణుగూరు అశ్వాపురం పినపాక మండలాల్లోని ఏకరూప దుస్తులు కుట్టే టైలరింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా కమ్యూనిటీ మొబలైసింగ్ అధికారి (సీఎంఓ) ఎస్ కే సైదులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏ ఎం ఓ) నాగరాజ శేఖర్లు సందర్శించారు. పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు ఏకరూప దుస్తులను (యూనిఫార్మ్స్) అందించేందుకు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. మణుగూరు ఎంఈఓ వీరస్వామి తో కలిసి పలు టైలరింగ్ కేంద్రాలను సందర్శించి ఏకరూప దుస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పుడు పూర్తవుతాయో టైలర్ లను అడిగి తెలుసుకున్నారు .ఈనెల 8వ తేదీ నాటికి టైలరింగ్ కేంద్రాల నుండి యూనిఫామ్స్ ని పాఠశాలలకు చేర్చాలన్నారు.ప్రధానోపాధ్యాయులు 12న పాఠశాలకు వచ్చిన విద్యార్థులందరికీ ఏకరూప దోస్తులు అందించాలన్నారు.విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులందరికీ పాఠశాల పునః ప్రారంభం రోజున ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు .ఈ మేరకు హెచ్ఎంలు టైలర్ల వద్ద పెండింగ్లో ఉన్న ఏకరూప దుస్తుల క్లాతును త్వరితగతిన కుట్టించేలా చూడాలన్నారు .అలాగే తెలంగాణ ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు హెచ్ఎంలు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను విజయవంతంగా నిర్వహించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు.జూన్ రెండో తేదీ నుండి 22 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విద్యాశాఖకు కేటాయించిన విధంగా విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ వీరస్వామి సిఆర్పిలు టైలరింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# బిటిపిఎస్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటీయుసీ మద్దతు



**మణుగూరు - విశాలభారతి :** గత మూడు రోజులుగా భద్రాద్రి పవర్ ప్లాంట్ (బిటిపి ఎస్) కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య ఏఐటీయు సీ నాయకులు బుధవారం నాడు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, వారి ఉద్యోగ భద్రత కల్పించాలని, పి .ఎఫ్ గ్రాడివిటీ తదితర రావలసినటువంటి బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వీరి వెంట ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి ఆక్కి నరసింహారావు, సి పి ఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ ఎంపీటీసీ కామిసెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**లేబర్ యాక్ట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వాలి..**

మణుగూరు మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గా

మణుగూరు మండలం లోని చిక్కుడు కుంటు గ్రామ పరిధిలో భద్రాద్రి పవర్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన మూడు రోజు సమ్మెకు పూర్తి మద్దతుగా ప్రకటించి దీక్షా శిబిరం వద్ద దీక్ష ప్రారంభించారు. కాంట్రాక్టు కార్మికులు న్యాయమైన డిమాండ్ల ఎనిమిది గంటలు పని విధానం అమలు చేయాలని, లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, ఇపిఎఫ్, ఇ ఎస్ ఐ చెల్లించాలని,ఉద్యగభద్రత కల్పించాలని, ప్లే స్లెప్స్ ,బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని, కార్మికులుందరని జెనోక్ ఉద్యోగులు గా గుర్తుంచాలని పాల్వంచ దుర్గా డిమాండ్ చేశారు.తను జడ్పిటిసిగా ఉన్నప్పటి నుంచి ఈ కాంట్రాక్టు కార్మికులను ఈ ప్లాంట్ నిర్మాణంలో ఎండనక వాననక కష్టపడి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా చెమటూర్చి ప్లాంట్ పనులు అనుకున్న టైం కంటే ముందు కంప్లీట్ చేశానని అన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి కి సహాయ సహకారాలు అందించిన కాంట్రాక్టు కార్మికుల యొక్క న్యాయబద్యమైన సమస్యలను మరియు డిమాండ్లను తక్షణమే భద్రాద్రి పవర్ ప్లాంట్ అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల నుంచి కాంట్రాక్టు కార్మికులు మూడు రోజుల నుంచి దీక్షా చేస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్ అధికారులు కూ చీమ కుట్టినట్లు లేదని విమర్శించారు.


# ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి



**కరకగూడెం - విశాల భారతి :** మండల కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా శిరీష బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.కరకగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రన్ని ముందుగా పరిశీలించారు.అనంతరం ఎస్సి కాలనీలో డెంగ్యూ,మలేరియా విజృంబిస్తున్నాయని పలు పత్రికలలో శీర్షిక రావడంతో డా శిరీష, జిల్లా,మండల వైద్య బృందంతో కాలనీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ప్రతి వ్యక్తి నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షించమన్నారు.గ్రామంలో సుమారు 13 మందికి ఆర్డిటి టెస్ట్ నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందని తెలిపారు.అనంతరం గ్రామంలో పర్యటించి కాలువలో మురుగునీరు అక్కడికక్కడే నీరు నిలిచిపోవడంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి ఫ్రీజ్,కులర్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామీణ వైద్యులు పరిమితికిమించి వైద్యం చేస్తున్నారాని ఆమె దృష్టికి వెళ్లడంతో మండల కేంద్రంలోని ఆర్.ఎం.పి కేంద్రాలకు వెళ్లి పరిశీలించి రెండు కేంద్రాలను సీజ్ చేశారు. మాధురి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను కృష్ణారెడ్డి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సీజ్ చేశారు. మండలంలో ఉన్న ఆర్ఎంపీలకు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామాలలో ప్రభలుతున్న వైరల్ ఫీవర్ ను జాగ్రత్తలు పాటిస్తే జ్వరాలు తగ్గిపోతాయని. భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. మురికి నీటి నిల్వలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలలో పంచాయతీ అధికారులు నిత్యం పాగింగ్ చేయించాలని క్లోరినేషన్ బ్లీచింగ్ చేయించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండలంలో గ్రామీణ వైద్యులు మితిమీరిన వైద్యం చేస్తుండడంతో వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ఆమె అన్నారు. మాధురి ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో విచ్చలవిడిగా రోగులను బల్లల మీద కూర్చోబెట్టి సెలైన్ బాటిల్ ఎక్కిస్తున్నారని, స్టెరాయిడ్ యాంటీబయటిక్ హైడోస్ మందులు పేషెంట్లకు అందిస్తున్నారని వాటిని పరిశీలించి మాధురి ఫస్టేడ్ సెంటర్ ను సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు కారం మధు, పర్షియా నాయక్, లింగ్య నాయక్, గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది కృష్ణ ,నరసింహారావు, శ్రీను, భద్రమ్మ రమాదేవి ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పల - విశాల భారతి** దేవరుప్పుల మండలం,ధర్మగడ్డ గ్రామానికి చెందిన గూగులోత్ జ్యోతిబిక్కు నాయక్ దంపతుల కూతురు మల్లీశ్వరి వివాహం దేవేందర్ నాయక్ తో గురువారం జరగగా వివాహ మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి,శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ సునీత ఆంజనేయులు,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జనార్ధన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,బస్వ మల్లేష్, ధరావత్ తండా సర్పంచ్ బానోత్ గేమా నాయక్, యాదగిరి, మల్లారెడ్డి, మంజ, జగ్రామ్, పంగ సాయిలు, నల్ల యాదగిరి, బూడిద శ్రీకాంత్, పంగ రాములు, తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిల్ల సోమిరెడ్డి ను స్మరించుకున్న మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పల - విశాలభారతి :**దేవరుప్పుల మండలం, కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిళ్ల.సోమిరెడ్డి మొదటి వర్ధంతి (సంవత్సరికం) సందర్భంగా వారి చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకుని కుటుంబ సభ్యులతో పంచుకున్న 'రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి,పంచాయతీ రాజ్ ,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు'.పాల్గొన్న సోమిరెడ్డి కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం




**సూర్యాపేట - విశాల భారతి :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మే నెల 31 వ తారీకు సందర్భంగా పొగాకు వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం మాట్లాడుతూ ఈ సంవత్సరం నినాదమైన మనకు కావాల్సింది ఆహార ఉత్పత్తి కానీ పొగాకు ఉత్పత్తి కాదు అనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పొగాకు నమలడం వల్ల , పొగ త్రాగడం వల్ల ఎన్నో రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని అన్నారు. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, మరియు ఊపితిత్తుల క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరమని అన్నారు. పొగ తాగడం మొదలుపెట్టిన 6 నుంచి 10 సెకండ్ల లోపు నికోటిన్ మెదడును చేరుతుందని అన్నారు. గుండెపోటు పక్షవాతం వచ్చే అవకాశాలు నాలుగు రెట్లు పెరుగుతాయని అన్నారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సిగరెట్ పొగలో దాదాపు 4వేల రకాల హానికరమైన రసాయనాలు ఉంటాయని , పొగ త్రాగడం మానేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పొగాకు వల్ల శరీరంపై కలిగే దుష్పరిణామాల నుంచి బయట పడాలనుకునేవారు , సిగరెట్ అలవాటు మానివేయడానికి ప్రయత్నం చేయాలనుకునేవారు ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800112356 కి కాల్ చేస్తే మానివేయడానికి సంబంధించిన ఉచిత సూచనలు సలహాలు ఇస్తారని ఇట్టి ఉచిత సేవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 30 సంవత్సరాల వయసులో మానేస్తే పది సంవత్సరాల జీవితకాలం పెరుగుతుందని, 40 సంవత్సరాల వయసులో మానేస్తే 9 సంవత్సరాల జీవిత కాలం పెరుగుతుంది, 50 సంవత్సరాల వయసులో మానేస్తే ఆరు సంవత్సరాల జీవిత కాలం పెరుగుతుంది.60 సంవత్సరాల వయసులో మానేస్తే మూడు సంవత్సరాల జీవిత కాలం పెరుగుతుందని , హార్ట్ ఎటాక్ వచ్చిన వారు సిగరెట్ తాగడం మానేస్తే మళ్లీ హార్ట్ ఎటాక్ రావడానికి 50 శాతం అవకాశాలు సన్నగిల్లుతాయని ఆరోగ్యం పదిల పడుతుందని అన్నారు.

# "సైతాన్" వెబ్‌సిరీస్ చూసేటప్పుడు చాలా జాగ్రత్త అవసరం!

'సేవ్ ది టైగర్స్' ఫేమ్ దర్శకుడు మహి వి రాఘవ్ మరో ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో 'సైతాన్' అనే వెబ్‌సిరీస్‌తో త్వరలో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సిరీస్ జూన్ 15న డిస్నీ ఫ్లస్ హాట్‌స్టార్‌లో రిలీజ్ కానున్నట్టు రిలీజ్ డేట్‌తో పాటు ఫస్టులుక్‌ను సోషల్ మీడియా ద్వారా మేకర్స్ రివీల్ చేశారు. ఈ పోస్టర్‌లో ఓ పోలీస్‌ను మర్డర్ చేస్తూ ప్రధాన పాత్రధారులు కనిపిస్తుండటం చూడవచ్చు. ఫస్టులుక్‌తోనే ఈ సిరీస్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని కలిగిస్తోంది. ఇప్పటివరకు తెలుగులో వచ్చిన క్రైమ్ సిరీస్‌లకు భిన్నంగా ఈ సిరీస్ ఉండబోతున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సిరీస్‌లో కామాక్షి భాస్కర్ల, దేవయాని, రిషి, అనీషా దామా, నితిన్ ప్రసన్నతో పాటు విక్రమ్ ఫేమ్ జాఫర్ సాధిఖ్ కీలక పాత్రలను పోషిస్తోన్నారు. ఇందులోని కథ సామజిక రాజకీయ అంశాలతో ముడిపడి ఉంటుంది. బాలి అనే వ్యక్తి ఫ్యామిలీ ఎలా కుదుపుకు గురైంది అనేది ఈ చిత్రంలో చూపించారు. ఆ ఫ్యామిలీ క్రైమ్ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నారు అనేది కథలో కీలకంగా ఉంటుంది. అయితే ఒక తెలుగు వెబ్ సిరీస్‌లో క్రైమ్ సన్నివేశాలని భయకంరంగా చూపించినట్టు తెలుస్తోంది. వెన్నులో వణుకుపుట్టించే విధంగా ఇందులోని సీన్స్ ఉంటాయట. ఈ వెబ్ సిరీస్ లో ఉండే వయలెన్స్, బోల్డ్ కంటెంట్ చాలా డిస్టర్బ్ చేసే విధంగా ఉంటాయని సమాచారం. కాబట్టి ఈ వెబ్ సిరీస్‌ని తగిన జాగ్రత్తలతో చూడాలంటూ చెబుతున్నారు.






# మహేష్ 'గుంటూరు కారం' అదిరింది

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతోన్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ 'SSMB28'. ఈ మూవీకి 'గుంటూరు కారం' అనే టైటిల్‌ని మేకర్స్ ఫిక్స్ చేశారు. మొదటి నుంచి అందరిలోనూ భారీ అంచనాలు కలిగిన ఈ మూవీ నుంచి లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణ 'మోసగాళ్లకు మోసగాడు' రీ రిలీజ్ సందర్భంగా నిన్న పలు థియేటర్స్‌లో ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ మాస్ స్ట్రైక్ గ్లింప్స్ టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేసారు. ఈ మాస్ స్ట్రైక్‌లో సూపర్ స్టార్ మహేష్ బాబు తలకి స్కార్ఫ్ కట్టుకుని ఊర మాస్ స్టైల్‌లో ఫైట్ చేస్తున్న సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. మహేష్ బాబు లుక్స్, స్టైల్, స్వాగ్‌తో పాటు గ్లింప్స్‌లో విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అయితే మైండ్ బ్లోయింగ్ రేంజ్‌లో ఉన్నాయనే చెప్పాలి. మొత్తంగా ఈ మాస్ స్ట్రైక్ గ్లింప్స్ ప్రస్తుతం సూపర్ స్టార్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ అందరినీ ఆకట్టుకుని యూట్యూబ్‌లో వ్యూస్‌తో దూసుకెళుతోంది. కాగా హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక మూవీని 2024 జనవరి 13న గ్రాండ్ లెవెల్లో మేకర్స్ విడుదల చేయనున్నారు. మహేష్ బాబు మాస్ పాత్రలో కనిపించనున్న ఈ మూవీలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు.

# అల్లు అర్జున్ న్యూ మల్టీప్లెక్స్.. 'ఆదిపురుష్' మూవీతో ఓపెనింగ్..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు బిజినెస్ వైపుగా అడుగులు వేస్తున్నాడు. టాలీవుడ్ హీరోల్లో చాలా మంది ఓవైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు హోటల్స్, ఫ్యాషన్ బ్రాండ్స్, మల్టీప్లెక్స్‌లపై పెట్టుబడులు పెడుతున్నారు. ఈ విషయంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ముందున్నారు. ఆయన ఏషియన్ సినిమాస్ భాగస్వామ్యంలో AMB మాల్ రన్ చేస్తున్నారు. ఇక రౌడీబాయ్ విజయ్ దేవరకొండ సైతం మహబూబ్ నగర్‌లో AVD పేరుతో మల్టిప్లెక్స్ నిర్మించారు. దీంతో ఇదే కోవలో ఇప్పుడు అల్లు అర్జున్ చేరాడు. కొత్తగా మల్టిప్లెక్స్ నిర్మించగా.. ప్రభాస్ మూవీతో ఓపెనింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అమీర్‌పేట జంక్షన్‌లో నిర్మిస్తున్న ఈ మల్టీప్లెక్స్‌కు సంబంధించిన పార్ట్‌నర్స్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఒకరు. గతంలో అక్కడున్న సత్యం థియేటర్‌ను కొనుగోలు చేసి, ఆ స్థానంలో మల్టిప్లెక్స్‌ను నిర్మించారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను జూన్ 16న ప్రభాస్ 'ఆదిపురుష్' మూవీతో ప్రారంభించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఈ థియేటర్ ప్రారంభోత్సవం రోజున మల్టీప్లెక్స్ ఆవరణలోని అన్ని కార్నర్స్‌లో 100కుపైగా LED స్క్రీన్స్ ప్లే చేస్తారని కూడా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ మల్టీప్లెక్స్‌కు AAA (Asian Allu Arjun) సినిమాస్ @ ఏషియన్ సత్యం అని పేరు పెట్టారు.





# జూన్ 2న OTTలోకి 'ఉగ్రం' మూవీ

అల్లరి నరేష్ హీరోగా, విజయ్ కనకమేడల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఉగ్రం'. మంచి అంచనాలతో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. దీంతో ఈ మూవీ డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ జూన్ 2 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో సంస్థ నిన్న ట్విటర్ ద్వారా అనౌన్స్ చేసింది. మరి ఈ మూవీ డిజిటల్ ప్రీమియర్‌లో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి. ఇందులో ముఖ్యంగా అల్లరి నరేష్ నటనకు అభిమానులు ఫిదా అయ్యారు. సీఐ శివకుమార్ పాత్రలో నటించిన నరేష్ ఓ రేంజ్‌లో వాహ్వా అనిపించుకున్నాడు. వరంగల్‌లో వరుస మిస్సింగ్ కేసులను పరిష్కరించే పోలీస్ ఆఫీసర్ పాత్రలో అతడు ఒదిగిపోయాడు. ఈ మూవీ డిజిటల్ ప్రీమియర్ పై నరేష్ స్పందించాడు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఈ మూవీ ఆకట్టుకుంటుందన్న ఆశాభావం అతడు వ్యక్తం చేశాడు. అలాగే డైరెక్టర్ విజయ్ కనకమేడల కూడా మాట్లాడుతూ.. "సమాజంలోని సీరియస్ అంశాలను స్టోరీలుగా ఎంచుకొని వాటిని అర్థవంతమైనవిగా చిత్రీకరించడం ఓ డైరెక్టర్ పని అని నేను నమ్ముతాను. విలక్షణ నటుడిగా నరేష్ కు పేరుంది. ఈ మూవీలో అతడి నటన అద్భుతంగా ఉంటుంది. ఈ యాక్షన్ డ్రామా మూవీపై ప్రేక్షకులు తమ ప్రేమాభిమానాలు చూపించడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాను చూడాలని కోరుకుంటున్నాను" అని విజయ్ చెప్పుకొచ్చాడు.



# ప్రభాస్ 'ప్రాజెక్ట్ కె'లో కమల్ హాసన్..!

ప్రభాస్ ప్రస్తుతం పలు భారీ బడ్జెట్ చిత్రాల్లో నటిస్తున్నాడు. అందులో 'ప్రాజెక్ట్ కె' ఒకటి. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందులోనూ దర్శకుడు నాగ్ అశ్విన్ సినిమాలో ప్రభాస్ నటిస్తుండటంతో అభిమానుల్లో ఉత్సాహం మరింతగా నెలకొంది. ఇందులో బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. దీనికి సంబంధించిన అప్‌డేట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలోనే ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. ఇందులో కమల్ హాసన్ కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఈ వార్త విన్న అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఈ సినిమా కోసం ఆయన భారీ మొత్తంలో రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు కూడా చెబుతున్నారు. దాదాపు రూ. 150 కోట్ల ఆఫర్ కమల్‌కు ఇచ్చినట్టు ఫుల్ టాక్ నడుస్తోంది. దీంతో ఈ వార్తలో నిజం లేదని.. కమల్‌ను సంప్రదించడం కరెక్టే కానీ, రెమ్యూనరేషన్ వార్త అవాస్తవమని అంటున్నారు. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# ఓటీటీలోకి 'ది కేరళ స్టోరీ'

ఎన్నో వివాదాల నడుమ థియేటర్లలో ఇటీవల విడుదలైన చిత్రం 'ది కేరళ స్టోరీ'. ఒక చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ఎవరూ ఊహించని వసూళ్లతో బాక్సాఫీసుని షేక్ చేసింది. దాదాపు రూ. 200 కోట్లకు పైగా వసూళ్లతో ట్రేడ్ నిపుణులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక థియేటర్లలో ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ జీ5 ఈ మూవీ డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకోగా.. జూన్ 23 నుంచి వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌గా జీ 5లో స్ట్రీమింగ్ కానుంది. ఇక అదా శర్మ, సిద్ది ఇద్నానీ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సుదిప్తో సేన్ దర్శకత్వం వహించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.